జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

విజయవాడ నగరంలో
రాఘవయ్య పార్క్ వద్ద గల
మన ఆఫీస్ లో
స్నేహా గ్రూప్ సభ్యులకు
సమావేశాలు
నిర్వహించుకునేందుకు
40 మంది వరకు
అవకాశం కల్పించబడును.
వివరాలకు సంప్రదించండి
9000621111, 9440137451
76600 27670, 9908991763

సంపుటి 15 సంచిక 318 విశాఖపట్నం | మంగళవారం 02 ఆగష్టు 2022 | 8 పేజీలు | వెల : 5.00

## ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి: జగన్



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో గృహనిర్మాణ శాఖ ఉన్నతాధికారులతో సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ అన్ని రకాల పనులకు నిధులు సక్రమంగా విడుదలవుతున్నాయని, త్వరగా బిల్లులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను జగన్ ఆదేశించారు. విశాఖలో 1.24 లక్షల ఇళ్ల నిర్మాణ పనులకు అన్ని రకాలుగా సన్నాహాలు చేస్తున్నామన్నారు. అక్టోబర్ నెలాఖరుకల్లా ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఆప్షన్ త్రీ కింద ఎంపిక చేసిన ఇళ్ల నిర్మాణాలు కూడా శరవేగంగా జరుగుతున్నాయన్నారు. 15-20 రోజుల్లో మొత్తం 1.4 లక్షల ఇళు సిద్ధమవుతాయని అధికారులు తెలిపిన టిడ్కో ఇళ్ల నిర్మాణంపై కూడా సీఎం జగన్ చర్చించారు. ఈ సమీక్షలో ఏపీఎస్‌హెచ్‌సీఎల్ చైర్మన్ డీ దొరబాబు, సీఎస్ సమీర్ శర్మ, గృహనిర్మాణ శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, ఇంధన శాఖ స్పెషల్ సీఎస్‌కే విజయ్ ఆనంద్, ఏపీ టిడ్కో ఎండీ సీహెచ్ శ్రీధర్, ఏపీఎస్‌హెచ్‌సీఎల్ ఎండీ ఎస్‌సీఎల్ భరత్ గుప్తా పాల్గొన్నారు.



## 6న హస్తినకు చంద్రబాబు

అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: టీడీపీ అధినేత నారా చంద్ర బాబు నాయుడు ఈ నెల 6న ఢిల్లీకి వెళున్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ఉత్సవాల నేషనల్ కమిటీ మీటింగ్‌లో ఆయన పాల్గొననున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకు వెళ్తున్న చంద్రబాబు.. ప్రధాని మోదీ అధ్యక్షతన రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో నిర్వహించే సమావేశానికి హాజరవుతారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య మహోత్స వాల సందర్భంగా 2023 వరకు ఆజాదీ కా అమృత్ ఉత్సవాలకు భారత ప్రభుత్వం (శ్రీకారం చుట్టింది.

## 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాని అభ్యర్థి మోదీనే: అమిత్ షా



పట్నా: 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ ప్రధాని అభ్యర్థిగా ఎవరుంటారని చాలాకాలంగా చర్చ జరుగుతోంది. ఈ ఉత్కంఠకు తెరదించుతూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. వచ్చే ఎన్నికల్లో కూడా ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీనే బీజేపీ ప్రధాని అభ్యర్థిగా ఉంటారని స్పష్టం చేశారు. ఆయన నేతృత్వంలోనే ఎన్నికలకు వెళ్లనున్నట్లు వెల్లడించారు. అంతేకాదు బీజేపీ-జేడీయూ పొత్తు కొనసాగుతుందని అమిత్ షా పేర్కొన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలతో పాటు 2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసే పోటీ చేస్తాయని వివరించారు. బిహార్ రాజధాని పట్నాలో రెండు రోజుల పాటు జరిగిన బీజేపీ మోర్చాల ఉమ్మడి జాతీయ కార్యవర్గ సమావేశాలకు అమిత్‌షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆదివారం ముగింపు కార్యక్రమంలో ప్రసంగించి ఈ వ్యాఖ్యలు చేశారు. 2024 ఎన్నికల్లో ప్రధాని మోదీ రిటైర్ అవుతారని, ఆయన స్థానంలో బీజేపీ కొత్త అభ్యర్థిని తెరపైకి తీసుకొస్తుందనే ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలోనే ఎన్నికలకు రెండేళ్ల ముందే అమిత్ షా క్లారిటీ ఇచ్చారు. మోదీనే తమ అభ్యర్థి అని కార్యకర్తలకు స్పష్టం చేశారు. కశ్మీరీలు తయారు చేసిన త్రివర్ణ పతాకాలను ఈ కార్యక్రమంలో అందరికీ పంచారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కశ్మీరీల ఆలోచనలు మారాయని తెలిపిందుకే వారు తయారు చేసిన జెండాలు పంపిణీ చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. అలాగే ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌ను పురస్కరించుకుని దేశం నలుమూలలా జాతీయ జెండాలను ఎగురవేయాలని అమిత్ షా పిలుపునిచ్చారు. ఆగస్టు 13-15వరకు మూడు రోజులపాటు ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా రెపరెపలాడాలని సూచించారు.

## శ్రీశైలం ప్రాజెక్టుకు తగ్గని వరద..



శ్రీశైలం: ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులన్నీ జలకలను సంతరించుకున్నాయి. శ్రీశైలం జలాశయానికి ఇంకా వరద నీరు కొనసాగుతుంది. ఈ జలాశయానికి ఇన్‌ఫ్లో 61,517 క్యూసెక్కుల నీరు వస్తుండగా 31,784 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. శ్రీశైలం జలమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 881.10 అడుగుల వరకు నీరు వచ్చి చేరింది. పూర్తిస్థాయి నీటి మట్టం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 193.85 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తిని కొనసాగిస్తున్నారు.

## ఆసుపత్రిలో భారీ అగ్నిప్రమాదం..

### 10 మంది మృతి!



భోపాల్: మధ్యప్రదేశ్‌లో సోమవారం మధ్యాహ్నం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. జబల్‌పూర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మంటలు చెలరేగాయి. ఉవ్వెత్తున ఎగిసినపడిన మంటలకు 10 మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడినట్లు అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పుతున్నారు. మిగిలిన వార్డుల్లోని రోగులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. జబల్‌పూర్, దమోనాకా ప్రాంతంలోని న్యూలైఫ్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఈ ప్రమాదం జరిగినట్లు ఎస్పీ సిద్ధార్థ్ బహుగుణా తెలిపారు. ఇప్పటి వరకు 10 మంది మృతి చెందినట్లు చెప్పారు. ఆసుపత్రిలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని అనుమానిస్తున్నట్లు తెలిపారు.

రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా..

ఆసుపత్రిలో అగ్నిప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

## 26 వేల ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: నిరుద్యోగులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. సీఎం జగన్ ఆదేశాలతో పోలీస్ శాఖ ఇప్పటికే భర్తీ చేయాల్సిన పోస్టులు, రాష్ట్ర అవసరాల దృష్ట్యా అదనపు పోస్టుల మొత్తం వివరాలను సేకరించింది. దీంతో మొత్తం 26,431 పోస్టులను భర్తీ చేయాలని పోలీస్ శాఖ నిర్ణయించింది. దశలవారీగా ఈ పోస్టులను భర్తీ చేయనుండగా.. తొలిదశలో 6,500 ఉద్యోగాలకు ఈ ఏడాదే నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశాలున్నాయి.

## ఆగస్టు, సెప్టెంబరులో సాధారణ వర్షాలే

విశాఖపట్నం: నైరుతి రుతుపవనాల సీజన్‌లో కీలకమైన ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో దేశంలో సాధారణ వర్షపాతం నమోదుకానున్నది. వాయువ్య, దక్షిణ, మధ్య భారతంలో ఎక్కువ ప్రాంతాల్లో సాధారణం, అంత కంటే ఎక్కువగా, తూర్పు, ఈశాన్య భారతంలో సాధారణం కంటే తక్కువగా వర్షపాతం నమోదుకానున్నది. ఈమేరకు సోమవారం భారత వాతావరణ శాఖ రెండు నెలలకు సంబంధించి బులెటిన్ విడుదల చేసింది. 1971 నుంచి 2020 వరకు ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో కురిసిన సగటు (96-104 శాతం) వర్షపాతాన్ని పరిగణనలో తీసుకుని ఈ ఏడాది 422.8 మి.మీ.ల వర్షపాతం కురుస్తుందని అంచనా వేసింది.

## ఈ నెల 3న పశ్చిమ బెంగాల్ మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణ

కోల్‌కతా, ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఈ నెల 3న తన మంత్రి వర్గాన్ని పునర్వ్యవస్థీకరణ చేయనున్నారు. నలుగురు లేదా ఐదుగురిని కొత్తగా కేబినెట్‌లోకి తీసుకుంటామని చెప్పారు. ఈ మేరకు సోమవారం ఆమె మీడియాకు వెల్లడించారు. 'మంత్రులు సుబ్రతా ముఖర్జీ, సాధన్ పాండేలను కోల్పోయాం. పార్థా ఛటర్జీ జైలులో ఉన్నారు. కాబట్టి వారి మంత్రి వర్గ శాఖల పనులన్నీ పూర్తి కావాలి. నేను ఒంటరిగా నిర్వహించడం సాధ్యం కాదు' అని మమత అన్నారు.

## ఎన్టీఆర్ నాలుగో కుమార్తె ఉమామహేశ్వరి ఆత్మహత్య



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ నాలుగో కుమార్తె కంఠమనేని ఉమామహేశ్వరి ఆత్మహత్యకు పాల్పడ్డారు. అనారోగ్య సమస్యలతో ఉమామహేశ్వరి ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. అనారోగ్య సమస్యల కారణంగా కొన్నాళ్లుగా ఆమె తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైనట్లు తెలిసింది. ఈ పరిణామాలే ఆత్మహత్యకు దారితీశాయని సమాచారం. జూబ్లీహిల్స్‌లోని ఆమె నివాసంలో ఉన్న బెడ్రూంలో ఉమా మహేశ్వరి ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె కొన్ని నెలలుగా చికిత్స తీసుకుంటున్నట్లు సమాచారం. ఆమె మృతికి కారణం ఆత్మహత్యగా తెలియడంతో జూబ్లీహిల్స్ పోలీసులు ఉమా మహేశ్వరి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఎన్టీఆర్ నలుగురు కుమార్తెల్లో ఉమా మహేశ్వరి అందరి కంటే చిన్న. చెల్లి కావడంతో ఆమెపై తోడ బుట్టిన వాళ్లు ఎనలేని అభిమానం చూపేవారు. ఉమా మహేశ్వరి వయసు 52 సంవత్సరాలుగా తెలిసింది. ఆమె ఆత్మహత్య చేసుకుందని తెలిసి ఎన్టీఆర్ కుటుంబం దిగ్భ్రాంతికి లోనైంది. నందమూరి, నారా కుటుంబాలు తీవ్ర విషాదంలో మునిగిపోయాయి. బాలకృష్ణ, చంద్రబాబు, జూనియర్ ఎన్టీఆర్ ఉమా మహేశ్వరి నివాసానికి చేరుకున్నారు. ఇటీవలే ఉమామహేశ్వరి చిన్న కుమార్తె వివాహం జరిగింది. ఈ వివాహానికి నారా, నందమూరి కుటుంబ సభ్యులంతా హాజరయ్యారు. ఇంతలోనే ఇలా జరగడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

## నలుగురు ఎంపీలపై సస్పెన్షన్ ఎత్తివేత..

### ధరల పెరుగుదలపై చర్చ ప్రారంభం

న్యూఢిల్లీ: లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీలపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేశారు. ఇటీవల వెల్‌లో ప్లకార్డులతో నిరసన చేపట్టిన నలుగురు కాంగ్రెస్ ఎంపీలను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. మానిక్కం ఠాగూర్, రమ్యా హరిదాస్, జ్యోతిమణి, టీఎన్ ప్రతాపన్‌లపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేశారు. ఈ నలుగురూ ఇవాళ మళ్లీ లోక్‌సభలోకి ప్రవేశించారు. సభలో ప్లకార్డులను ప్రదర్శించరాదు అని స్పీకర్ ఓం బిర్లా తెలిపారు. ఒకవేళ ఎంపీలు ప్లకార్డులతో వస్తే, అప్పుడు ఎవరి మాట వినేదిలేదని,ఎవరిపైనా అయినా చర్యలు తీసుకుంటామన్నారు. ఆ నలుగురికీ చివరి అవకాశం కల్పిస్తున్నట్లు ఓం బిర్లా వార్నింగ్ ఇచ్చారు.నలుగురు సభ్యులపై సస్పెన్షన్ ఎత్తివేసిన తర్వాత .. ధరల పెరుగుదలపై లోక్‌సభలో చర్చ ప్రారంభమైంది. కాంగ్రెస్ నేత మనీశ్ తివారి మాట్లాడుతూ.. గత 14 నెలల నుంచి ద్రవ్యోల్బణం రెండు అంకెల్లో




ఉన్నట్లు ఆరోపించారు. గడిచిన 30 ఏళ్లలో ఇదే అత్యధికం అన్నారు. వినియోగదారుల ఆహార ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, రోజు వాడే బియ్యం, పెరుగు, పన్నీరు లాంటివాటిపై జీఎస్టీ పెరిగిందన్నారు.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

# మేనిఫెస్టోలోలేనప్పుడు మద్యనిషేధ కమిటీ ఎందుకు?

డా. ముచ్చుకోట సురేష్ బాబు,
రాష్ట్ర అధ్యక్షులు, ప్రజా సైన్స్ వేదిక.

రాష్ట్ర మంత్రి గుడివాడ అమరనాథ్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ మద్యనిషేధంమా మేనిఫెస్టోలోలేదు, ఉన్నదని ఎవరైనా నిరూపిస్తే ఎలాంటి చర్చకైనా రెడీ. మద్యనిషేధం లేనప్పుడు దానికి ఒక కమిటీ చైర్మన్, సిబ్బందికి ప్రతి నెల లక్షలు ఖర్చు చేయడం ఎందుకు దండగ. కరోనా మొదటి దశలో తాగుబోతులనులైన్ లో పెట్టడానికి ప్రభుత్వ టీచర్లసేవలు వినియోగించుకున్నారు. మద్య నిషేధం పై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం మద్యం అమ్మకాల ద్వారా ఆదాయ వనరులను సమకూర్చుకుంటున్నది.ప్రభుత్వం వైన్ షాపులలో మద్యం ధరలను అమాంతం పెంచేయడంతో పొరుగు రాష్ట్రాల నుండి అక్రమ మద్యం ఏరులై పారింది. దీనిని కట్టడి చేయటానికి నానాతంటాలు పడిన ప్రభుత్వం చివరికి ధరలను కొంతమేర తగ్గించక తప్పలేదు. పై పెచ్చు అనేక రకాల కొత్త రకం బ్రాండ్లను మార్కెట్ లోకి విడుదల చేసి అప్పటి వరకు ఉన్న బ్రాండ్లో దాదాపు 90% బ్రాండ్లు ఎత్తేసింది.వైసీపీ అధికారంలోకి వచ్చిన వచ్చిన తర్వాత మద్యపాన నిషేధం దిశగా అడుగులు పడినట్లు కనిపించినా ఆ తర్వాతి కాలంలో మాత్రం ఆదిశగా తీసుకుంటున్న చర్యలు మాత్రం శున్యం అనే చెప్పాలి. వీరు పంపిణీ చేస్తున్న మద్యం తయారీకి పది రూపాయలు అయితే ప్రభుత్వం రెండు వందల కుఅమ్ముతున్నది. నాసిరకం సరకు, స్పిరిట్, హానికర పదార్థాలు, రెండు సంవత్సరాలు త్రాగితే తొందరగా పోతారు. 2019లో కొత్త ప్రభుత్వం ఏర్పడేనాటికి రాష్ట్రంలో అప్పటికే ఉన్న 4,380 వైన్ షాపులు ఉండగా వాటిని 3,500 కు తగ్గించడంతో పాటు వీటిని ప్రభుత్వమే నడపేలా చర్యలు తీసుకున్నారు. ప్రతి యేటా 20% వైన్ షాపులను తగ్గిస్తూ ఐదేళ్ళ కాలంలో పూర్తిగా వైన్ షాపులు ఎత్తేస్తామని అప్పట్లో ప్రభుత్వం ప్రకటించింది. మద్యం తాగాలంటే ప్రజలు భయపడే పరిస్థితులు కల్పిస్తామని,పెద్ద పెద్ద మాల్స్,5 నక్షత్రాల హొటల్ లో మాత్రమే మద్యం అందుబాటులో ఉండేలా చేస్తామని అక్కడకూడా ధరలు భారీగా ఉండేలా చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.అధికారంలోకి రాగానే మూడు దశల్లో పూర్తి మద్యపాన నిషేదం చేస్తానని తన పాదయాత్ర సమయంలోనే సంచలన ప్రకటన చేశారు జగన్. తొలి దశలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపుతామని,రెండో దశలో మద్యపానం వలన కలిగే నష్టాలను ప్రజలకు తెలియజేసే విధంగా ప్రభుత్వం తరపున క్యాంపైన్ నిర్వహిస్తామని, చివరి దశలో మద్యంరేట్లను విపరీతంగా పెంచుతామని, పేదల జీవితాల్లోకి మద్యం రాకుండా చేస్తామని జగన్ హామీ ఇచ్చారు . ప్రభుత్వానికి అతిపెద్ద ఆదాయ వనరైనప్పటికీ రిస్క్ తీసుకుని మద్యం రేట్లను పెంచుతామని చెబుతూ, మద్యం తయారు చేసినా, అమ్మినా ఏడేళ్ల శిక్ష విధించేలా చట్ట సవరణ చేస్తామని అప్పట్లో స్పష్టం చేశారు.మూడు దశల్లో మద్యాన్ని నిషేధించేందుకు రిహాబిలిటేషన్ సెంటర్లు సహా అవసరమైన అన్నీ చర్యలు చేపట్టడమే కాకుండా అందుకు కోసం కొత్త చట్టంతో పాటు ప్రత్యేక యంత్రాగాన్ని సైతం ఏర్పాటు చేయబోతోంది జగన్ సర్కార్. మూడు దశల్లో మద్యపాన నిషేధ ప్రక్రియ కొనసాగిస్తూ, 2024 నాటికి పూర్తిగా నిషేధం విధిస్తామని, సంపూర్ణ మద్య నిషేధం అమలు చేసిన తర్వాతే 2024లో ఓట్లు అడిగేందుకు మళ్ళీ మీ వద్దకు వస్తానని జగన్ పలుమార్లు హామీలు చెప్పారు. మద్యపాన నిషేధ హామీని నవరత్నాల్లో కూడా చేర్చారు. అయితే మద్యపాన నిషేధం అమలు చేసే అంశం ఇప్పుడు రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారుతోంది.మద్యం పైన ప్రభుత్వానికి భారీ ఆదాయం సమకూరుతోంది. ఇక, అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో 1446 మద్యం షాపులు తగ్గించారు. 43 వేల బెల్టు షాపులు తొలగించారు. షాపుల పనివేళలు కుదించారు. షాపుల్లో తాగడానికి అవకాశం ఉన్న పర్మిట్ రూమ్‌లు రద్దు చేశారు. కానీ, మద్యం అమ్మకాలు మాత్రం తగ్గలేదు. పైగా గతం కంటే ఆదాయం పెరిగింది. మద్యం పైన షాక్ కొట్టేలా ధరలు పెంచామని ప్రభుత్వం ఓపెన్ గా చెబుతోంది.తమకు అధికారమిస్తే ఆంధ్రప్రదేశ్ లో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తామని, ఫైవ్ స్టార్ హొటళ్లలో తప్ప ఎక్కడా మద్యం దొరకనివ్వమని చెప్పింది వైఎస్సార్ కాంగ్రెస్. అయితే ఇప్పుడు మద్యం ద్వారా వచ్చే ఆదాయానికి బానిసయ్యింది జగన్ ప్రభుత్వం. 2019-20లో ఎక్సైజ్ టాక్స్ రూపంలో ప్రభుత్వానికి 6,914 కోట్ల ఆదాయం వచ్చింది. ఆ తరువాత ఇబ్బడిముబ్బడిగా పెంచిన రేట్లతో 7,931 కోట్ల ఆదాయం అంచనా వెయ్యగా, ఏకంగా 11,535 కోట్ల ఆదాయం వచ్చింది. ఎక్సైజ్ టాక్స్ తో పాటు మద్యం మీద వచ్చే వ్యాట్ ఆదాయం కూడా కలిపితే మద్యం వల్ల ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం దాదాపుగా 18,000 కోట్లు. ఇక కరోనా కారణంగా ఆర్థిక మందగమనం, అలాగే ఆర్థిక క్రమశిక్షణ లోపించడం కారణంగా అప్పులు దొరికే పరిస్థితి లేకపోవడంతో ఈ ఆదాయం మీదే ప్రభుత్వం ఆశలన్నీ పెట్టుకుంది. 2021-22 సంవత్సరం బడ్జెట్ లో ఎక్సైజ్ టాక్స్ తో మాత్రమే 15,000 కోట్ల ఆదాయం అంచనా వేసింది. వ్యాట్ ద్వారా ఇంకో 5,000 కోట్లు ఆదాయం వస్తాదని అనుకుంటే 20,000 కోట్ల ఆదాయం మద్యం ద్వారా సమకూరుతుందని ప్రభుత్వం అంచనా. సహజంగా మద్యం నుండి వచ్చే ఆదాయం ఎప్పుడు అంచనాలకు మించే ఉంటుంది. అంటే ఈ సారి మద్యం నుండి వచ్చే ఆదాయం బంపర్ గా ఉండబోతుంది. పైగా దీని బట్టి అధిక రాబడి కోసం ప్రభుత్వం త్వరలో మద్యం రేట్లు కూడా ఇతోధికంగా పెంచబోతుందని అర్థం అవుతుంది. దీని బట్టి ప్రభుత్వం కూడా మద్యానికి బానిసే అంటే అతిశయోక్తి కాదని చెప్పవచ్చు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మద్యం దుకాణాలను ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ నిర్వహిస్తున్నందున ఆ ప్రభావం అమ్మకాలపై పడింది. అయినా చివరకు ప్రభుత్వానికి ఆదాయం పెరిగింది. బేవరేజెస్ కార్పొరేషన్ బార్లకు సరఫరా చేసే మద్యంపై అదనపు రిటైల్ టాక్స్ వసూలు చేస్తుండటంతో ప్రభుత్వానికి మరింత ఆదాయం వస్తోంది. ఇటీవల కాలంలో మద్యం అమ్మకాలు పెరగడానికి ప్రధాన కారణం ప్రభుత్వం ధరలు తగ్గించడమేనని తెలుస్తోంది. రాష్ట్రంలో మద్యం అక్రమ రవాణా పెరిగిపోవడం, ఇతర రాష్ట్రాల నుంచి సులువుగా మద్యాన్ని తెచ్చుకునే అవకాశం ఉండటంతో ఆ ప్రభావం క్రమంగా అమ్మకాలపై పడుతోంది. దీంతో ప్రభుత్వం ధరలు తగ్గించడం, సవరించడం వల్ల అమ్మకాలు పెరగడంతో పాటు అక్రమ మద్యం రవాణా కేసులు కూడా తగ్గాయి. రాష్ట్రంలో మద్యం అమ్మకాల సరళిలో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నా, ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న మద్యపాన నిషేధంపై ఎలాంటి ప్రభావం చూపలేదు. షాపులు తగ్గించి, రేట్లు పెంచినా మద్యపాన నిషేధం దిశగా ఆశించిన ఫలితాలు కనిపించలేదని ఎక్సైజ్ విభాగం అధికారులు అభిప్రాయపడుతున్నారు. అంటే మద్యపాన నిషేధం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఫార్ములా పెద్దగా ఫలితాలను ఇవ్వడం లేదు. షాపులు తగ్గించి ధరలు పెంచినా అమ్మకాలకు, తాగేవారికి ఢోకా లేకుండా పోయింది. మద్యం అమ్మకాలు పూర్తిగా నిలిపేస్తే తప్ప ప్రభుత్వ లక్ష్యం నెరవేరే అవకాశం లేదు. ఇప్పటికే ఆర్థికంగా దివాళాతీసిన ప్రభుత్వం మద్యం, పెట్రోలు డీజిల్ అమ్మకాలపైకొంత నష్టనివారణ చేసుకుంటున్నది. ప్రభుత్వం ఎలాగూనిషేధించరుకనుక మద్యపాన విమోచన ప్రచార కమిటీ ని రద్దు చేస్తే ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా ఉంటుంది. రాజకీయ నిరుద్యోగులకు షెల్టర్ హొమ్ లాగా తయారయ్యింది. మద్యం అమ్మకాలలోభారీగా క్షీణత ఉన్నదని అప్పుడప్పుడు పేపర్ ప్రకటనలు ఇస్తూ వాస్తవాన్ని దాచి పెడుతున్నారు. తమకు సంబంధం లేని మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమాలు పెడుతూ మద్యపాన నిషేధాన్ని గాలికొదిలేశారు.

# చీరాలలో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరు: టిడిపి రాష్ట్రనేతలు



చీరాల, ఆగష్టు 1,ప్రజాపాలన : రాబోయే 2024ఎన్నికలలో ఖచ్చితంగా విజయంసాధించేది తెలుగుదేశం పార్టీయేనని,మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనని, చీరాలకు కాబోయేఎమ్మెల్యే టిడిపి ఇన్చార్జి ఎం.ఎం.కొండయ్య అని, చీరాలలో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరని,టిడిపికి లభిస్తున్న ప్రజాదరణయే దీనికి నిదర్శనమని,టిడిపి రాష్ట్రనేతలు స్పష్టం చేశారు.తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షు లు నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు, టీడీపీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి. సాంబశివరావు సూచనలనను సరించి, చీరాల నియోజకవర్గం నందలి, ఈపూరుపాలెం పంచాయతీ పరిధిలోని, బోయినవారిపాలెంగ్రామంలో, టీడీపీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్ యం.యం.కొండయ్య ఆధ్వర్యంలో, నిర్వహించిన బాదుడేబాదుడు కార్యక్రమానికి, ప్రజల నుండి విశేష స్పందన లభించింది. తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎం.ఎం.కొండయ్య, తెలుగుదేశంపార్టీ ముఖ్యనాయకులకు, స్థానికనాయకులు, గ్రామస్తులు, పార్టీఅభిమానులు ఆత్మీయంగా, ఘనంగా స్వాగతం పలికిన తీరు, తెలుగుదేశం శ్రేణులలో నూతన ఉత్సాహాన్ని నింపింది.ప్రణాళిక లేక, వైసిపి ప్రభుత్వ అసమర్థత వలన,విపరీతంగా పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ, ప్రభుత్వ చేతగానిపాలనను నిరసిస్తూ,వైసీపీ ప్రభుత్వ అసమర్థ పరిపాలన, ముందస్తు ప్రభుత్వ చేతకానితనం వల్ల, అన్ని నిత్యావసర సరుకులపై పెట్రోల్, డీజిల్,వంటగ్యాస్‌ల ధరలను విపరీతంగా పెంచి, పేద,మధ్యతరగతి ప్రజలకు దక్కకూడదన్నట్లు, ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. కనీసం నిత్యావసరవస్తువుల ధరలనుకూడా, నియంత్రించలేని ప్రభుత్వం, ఉండి ఉపయోగం ఏమిటని ప్రశ్నించారు. వైసిపిప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ, చీరాల నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్చార్జ్ యం.యం.కొండయ్య నాయకత్వంలో, నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. పూలు జల్లుతూ, అధికారంలోకి రాబోయేపార్టీ తెలుగుదేశం పార్టీయే, కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబుయే, మన ఎమ్మెల్యే కొండయ్య సారే అంటూ నినాదాలు చేస్తూ, భారీర్యాలీగా గ్రామాలలోకి టీడీపీనేతలను, స్థానిక టీడీప నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తీసుకుని వెళ్లారు. తొలుత టీడీపీ చీరాల నియోజకవర్గ ఇంచార్జ్ యం.యం.కొండయ్యకు, ఆయనతనయుడు టీడీపీ యువనేత అమర్నాథ్, చీరాల నియోజకవర్గ పరిశీలకులు నాతాని ఉమామహేశ్వరరావు, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు పమిడి భాస్కరరావు, రాష్ట్ర వాణిజ్యవిభాగం ఉపాధ్యక్షులు మామిడిపాక హరిప్రసాద్, రాష్ట్రకార్యదర్శి రాజశేఖర్ తదితర ముఖ్యనాయకులకు, పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టిడిపి ముఖ్య నాయకులు మాట్లాడుతూ, చీరాలలో తెలుగుదేశంపార్టీ విజయాన్ని ఎవరూఆపలేరని, చీరాలకు కాబోయే ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య యేనని, స్పష్టం చేశారు. తెలుగుదేశంపార్టీ నూతనంగా ఏర్పాటు చేసినప్పుడు, స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీ.రామారావు పట్ల ప్రతిరోజు చూపిన విశేష ఆధార అభిమానాలు తిరిగి ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు పట్ల, టీడీపీ పట్ల, కనిపించడం ఆనందంగా ఉందన్నారు. ఖచ్చితంగా 2024లో కాబోయేముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమేనని, అధికారంలోకి వచ్చేది టీడీపీయేనని నొక్కి వక్కాణించారు. వైసీపీ ప్రభుత్వ రాక్షస పాలనకు రోజులు ముగిసాయని జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంనకు చీరాల నియోజకవర్గ పరిశీలకులు నాతాని.ఉమామహేశ్వరరావు,రాష్ట్ర రైతుఉపాధ్యక్షుడు పమిడి భాస్కరరావు, రాష్ట్ర వాణిజ్యవిభాగం ఉపాధ్యక్షులు మామిడిపాక హరిప్రసాద్, రాష్ట్రకార్యదర్శి రాజశేఖర్‌బాబు, యువ నేత యం.గౌరీఅమర్‌నాథ్ లతో పాటుగా,చీరాల మండలపార్టీ అధ్యక్షులు గంజి.పురుషోత్తం, వేటపాలెం మండలపార్టీ అధ్యక్షులు బొగ్గుల పార్థ సారథి, పార్లమెంటు పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శులు గుద్దంటి చంద్రమౌళి, చింతా రామకృష్ణారావు(రాము), డేటా నాగేశ్వరరావు, ఉసురు పాటి సురేష్, తెలుగుయువత అధ్యక్షులు వంకా.హరికృష్ణ, ఉపాధ్యక్షులు చప్పిడి.భాస్కర్, యువత చీరాల, వేటపాలెం అధ్యక్షులు బోయిన.శివ రామకృష్ణ,వెంగళ.భరత్, బి.సి.సెల్ పార్లమెంట్ అధ్యక్షులు కౌతరపు. జనార్దనరావు, నియోజకవర్గ అధ్యక్షులు గుత్తి వీరప్రసాద్, ప్రధానకార్యదర్శి కోటి మోహన కృష్ణ, ఆయా పార్టీవిభాగాల ప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభి మానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# చీరాల డివిజన్ నూతన రెవిన్యూ సంఘ ఏకగ్రీవ ఎన్నిక



చీరాల, ఆగష్టు 1,ప్రజాపాలన : చీరాల మండల తహసీల్దార్ కార్యాలయము నందు, ఏ.పీ.ఆర్.ఎస్.ఎ., చీరాల డివిజన్ యూనిట్ ఎన్నికలు నిర్వహించారు.చీరాల డివిజన్ పరిధిలోని, అన్ని కార్యాలయ రెవెన్యూ ఉద్యోగులు ఏకగ్రీవంగా ఏపీఆర్ఎస్ఎ చీరాల డివిజన్ కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. చీరాల డివిజన్ అధ్యక్షులుగా ఇంకొల్లు తహసిల్దార్ పీ. బ్రహ్మయ్య, అసోసియేట్ అధ్యక్షులుగా కొరిశపాడు తహసిల్దార్ ఎల్. లక్ష్మీనారాయణ, సెక్రటరీగా చీరాల డిప్యూటీ తహసిల్దార్ పి. సురేష్ బాబు, కోశాధికారిగా చీరాల ఆర్డీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వి. శ్రీనివాసరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా చిన్నగంజాం తహసిల్దార్ పీ.పార్వతి, అద్దంకి సీనియర్ అసిస్టెంట్ పి.వి. రమణారావు, కారంచేడు ఏఆర్ఐ.జె.శ్రీలక్ష్మిలను, జాయింట్‌సెక్రటరీ లుగా చీరాల ఆర్డీవో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ సిహెచ్.రమేష్, ఇంకొల్లు ఎం.ఆర్.ఐ బి.లక్ష్మీకుమారి, ఇంకొల్లు జూనియర్ అసిస్టెంట్ జి.సుధాకర్ రావు లను, ఈసీ మెంబర్లుగా వేటపాలెం జూనియర్ అసి స్టెంట్ ఎం.జగదీష్, కారంచేడు ఓఎస్ జి.సువర్ణ, చీరాల ఓఎస్ ఆర్.యశ్వంత్ కృష్ణ తేజ లను, డీసీ మెంబర్లుగా చీరాల సీనియర్ అసిస్టెంట్ కె.మాణిక్యం, చీరాల ఆర్డీవో కార్యాలయ బి.ఆనంద్ కుమార్ లను, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా పి.సురేష్ బాబు, సహాయ ఎన్నికల అధికారిగా డి.అర్జున్ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కార్యవర్గానికి, రెవిన్యూ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చీరాల తహసీల్దార్ జి.ప్రభాకరరావు, జిల్లా అడ్‌హాక్ కమిటి కన్వీనర్ సి.హెచ్.సురేష్‌బాబు, మండల రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ డి.శ్రీకాంత్, పరిశీలకులుగా యం.వి.సుబ్బారావు తదితరులు హాజరయ్యారు.

# కెవిపియస్ జిల్లా కన్వీనర్‌గా కృష్ణమోహన్, కో కన్వీనర్‌గా లింగం జయరాజు ఏకగ్రీవ ఎన్నిక




చీరాల, ఆగష్టు 1,ప్రజాపాలన : కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కె.వి.పి.ఎస్) జిల్లా కన్వీనర్‌గా తురిమెల్ల.కృష్ణమోహన్, కోకన్వీన ర్ గా లింగం జయరాజు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కెవిపిఎస్ బాపట్ల జిల్లా విస్తృతస్థాయి సమావేశం, చీరాల సీఐటీయూ కార్యాలయంలో, ఎల్. జయరాజు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పాల్గొన్న కెవిపిఎస్ రాష్ట్రనాయకులు బొమ్మతోటి రఘురామ్ మాట్లాడుతూ, కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక, దళితులపై దాడులు పెరిగాయన్నారు. దళితులు పొందుతున్న అనేక రాయితీలను,ఈ కాలంలో రద్దు చేస్తున్నారన్నారు. దళితులకు ఇచ్చే 200యూనిట్ల ఉచితవిద్యుత్ ని రద్దుచేసే చర్యలకు రాష్ట్రప్రభుత్వం పూనుకొందన్నారు. ప్రభుత్వాలు అనుస రిస్తున్న ప్రవేటీకరణవిధానాల వలన, దళితులకు ఉపాధిఅవకాశాలు కుదించుకు పోయాయన్నారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం,రాష్ట్రంలో చేపట్టిన స్కూళ్ల విలీనం కారణంగా, దళితులకు విద్య దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు.అనంతరం బాపట్ల జిల్లా కెవిపిఎస్ కన్వినర్‌కమిటీని ఎన్నుకున్నారు.కమిటీ కన్వీనర్‌గా తురిమెల్ల.కృష్ణమోహన్,కో-కన్వీనర్‌గా లింగం జయరాజును, కమిటీ సభ్యు లుగా బడుగు.రూపేష్, మట్టే డేవిడ్, జూపూడి రోశయ్య, చెల్లి మరియారావు, బి.సుబ్బారావు, బసవయ్య, కిరణ్, వై.వెంకటేశ్వర్లు, ఆర్.మనో హర్, కంచర్ల సురేష్. ఎమ్.సత్యమూర్తి లను ఎన్నుకున్నారు.కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నలతోటి బాబురావు పాల్గొన్నారు.

# అకారణంగా ప్రభుత్వంపై బురద జల్లేందుకు యత్నించడం దారుణం: చీరాల ఎమ్మెల్యే కరణం.బలరామకృష్ణమూర్తి



చీరాల, ఆగష్టు 01, ప్రజాపాలన : విద్యార్థులకు మరింత మెరుగైన విద్య అందించాలనే మంచి ఉద్దేశ్యంతో, ప్రభుత్వం కృషి చేస్తుంటే, ప్రతి పక్షాలు అకారణంగా,ఏదో ఒక విధంగా బురద జల్లాలని ప్రయత్నించటం దారుణమని, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. చీరాల మున్సిపాలిటీలోని, చైర్మన్ చాంబర్లో, చీరాల శాసనసభ్యులు కరణం బలరాం కృష్ణమూర్తి, చీరాల మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాలల హెడ్మాస్టర్ లు, ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పాఠశాలల అభివృద్ధి, విలీనం, ఉపాధ్యాయుల కొరత, పాఠశాలల్లో మరింత మెరుగైన విద్య అందించడానికి చేపట్టాల్సిన చర్యలు తదితర వాటిపై సమీక్షించారు.పాఠశాల నిర్వహణ, ఇతర అంశాలపై ఎటువంటి ఇబ్బందులు ఉన్నా, సలహాలు, సూచనలు ఉన్నా,తన దృష్టికి తీసుకువస్తే, ప్రభుత్వానికి తెలియజేస్తానని హామీ ఇచ్చారు. గౌరవ అతిధిగా పాల్గొన్న చీరాల నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు మాట్లాడుతూ, కార్పొరేట్ స్థాయి స్కూల్స్ కు మించి, మెరుగైన విద్యా బోధన వైసిపి ప్రభుత్వం మాత్రమే అందిస్తుందన్నారు. స్కూల్ బ్యాగ్ యూనిఫామ్ తదితర అన్నింటి వసతులను సమకూర్చటంతో పాటు, నాడు- నేడు కార్యక్రమం చేపట్టి, స్కూళ్లను అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటుగా, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాస రావు, మున్సిపల్ కమిషనర్ నాగ మల్లేశ్వరరావు, చీరాల వేటపాలెం 2 మండలాల ఎంపీడీవోలు నేతాజీ,మండల విద్యాశాఖ అధికారి, మున్సిపల్ డి ఈ ఏసయ్య,మున్సిపల్ అధికారులు,పాఠశాలల హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అవయవదానంతో దాతృత్వానికి చిరునామాగా నిలిచిన గ్రంధి సత్యవాణి...



అనకావల్లి (ప్రజాపాలన ప్రతినిధి ):మరణించిన తరువాత కూడా నలుగురికి ఆదర్శంగా నిలిచే వారు చాలా తక్కువ మందే ఉంటారు ఆ కోవకు చెందిన వారే గ్రంధి సత్యవాణి అన్నారు అఖిల భారత శరీర అవ యువ దాతల సంఘం చైర్మన్ గూడూరి సీతామహాలక్ష్మి . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంధి సత్యవాణి ఆదివారం హైదరాబాద్ లో అకాల మరణం చెందారన్నారు.ఆమె కుమార్తె సరిత తన తల్లి కోరిక ప్రకారం వెంటనే నేత్ర దానం చేశారని తెలిపారు.ఆమె అనకాపల్లి లో సుప్రసిద్ధ మైన సామాజిక సేవకురాలుగా ఉన్నారని, ఆమె కీర్తి శేషు లు డా.గ్రంధి భాస్కర రావు గారి భార్య అని తెలిపారు .సుమారు 10ఏళ్ల క్రితం దినపత్రికలో తన ఇంటర్వ్యూ చదివి తనను వెతుక్కుంటూ వచ్చారన్నారు.భార్య భర్తలిరువురు మొత్తం బాడీ డొనేట్ చేస్తూ శరీర దాన పత్రాలు తనకు ఆనాడే ఇచ్చారన్నారు.అనకాపల్లి లో ప్రముఖ వైద్యులు కీర్తి శేషులు గ్రంధి శుభ్రం డాక్టర్ కి వీరు సమీప బంధువులు గా ఉన్నారని,అవయవ దానాలు చేయాలంటూ గౌరీ గ్రంధాలయం ..రోటరీ క్లబ్ ,వాసవి క్లబ్.. శారద గ్రంధాలయం లలో పలు మార్లు మీటింగ్ లను ఏర్పాటు చేశారని తెలిపారు ..అనకాపల్లి లో ఈ రోజు వందల సంఖ్యలో శరీర అవయవ దాతలు ఉన్నారు అంటే వారు చేసిన కృషి అనన్య సామాన్యము అన్నారు.కడుపు లో నీరు చేరి పోవటం వలన వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం శరీరాన్ని మెడికల్ కాలేజ్ వారు దానం స్వీకరించక పోవటం వలన క్రిమ్మేషన్ చెయ్యవలసి వస్తున్నదని తెలిపారు.నేత్ర దానం మాత్రమే చేయడం జరిగిందన్నారు.గొప్ప సామాజిక సేవిక..దాతృత్వం మెండు గా గల నిండైన వ్యక్తి ఆమె అని,తమ ట్రస్ట్ ద్వారా చదువు తున్న నిరుపేద విద్యార్థుల పాలిట కల్పతరువు గా నిలిచారన్నారు.ఆ బిడ్డల భవిష్యత్తు అవసరాల కోసం ముందు చూపు తో ఒక లక్ష యాభై వేల రూపాయలు కార్పస్ ఫండ్ గా ట్రస్ట్ అకౌంట్ లో ఫిక్సడ్ చేసిన గొప్ప మన సున్న మానవతా మూర్తి ఆమె అని కొనియాడారు ...అనకాపల్లి లో ఆమె ద్వారా 200 మంది కి పైగా శరీర,అవ యువ దాతలు విల్ వ్రాసి ఇచ్చారు.. ఈ విధంగా ఈ మానవీయ ఉద్యమానికి రూరల్ జిల్లాలో కూడా గట్టి పునాది వేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రంధి సత్యవాణి కి నివాళు లు అర్పించారు.

# గంగంపాలెం గ్రామంలో సమస్యలపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు

గోకవరం ఆగస్టు 1 ప్రజా పాలన ప్రతినిధి :నియోజకవర్గంలోని ఏ గ్రామంలో సమస్యలు ఉన్న ఆయా గ్రామాల్లో ఉన్న జన సైనికులు ఆ సమస్యలను ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ లో అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని గోకవరం మండల అధ్యక్షుడు అందుబాటులో ఉంటాడని జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పాఠంశెట్టి సూర్యచంద్ర ఇటీవలే జనసైనికులను ఆదేశించడం జరిగింది. ఆయన ఆదేశాలను అనుసరించి గోకవరం మండలం గంగంపాలెం గ్రామంలో ఉన్న పలు సమస్యలను గోకవరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం ఆధ్వర్యంలో గ్రీవెన్స్ ద్వారా అధికారులకు ఫిర్యాదు చేశారు. గంగంపాలెం గ్రామంలో చాలాకాలం నుండి మంచినీటి కొరత ఉందని జన సైనికులు తెలిపారు. అదేవిధంగా మంచినీటి ట్యాంకు శిథిలావస్థకు చేరుకుందని ఆ ట్యాంకును పునర్నిర్మాణం చేయాలని అధికారులను కోరారు. మంచినీటి క్లోరినేషన్, దోమల బెడద, డ్రైనేజీ లను సుబ్రపరీచుట, వీధి దీపాలు, కుక్కలు మరియు కోతుల బెడదతో ఇలా అనేక సమస్యలతో గంగంపాలెం గ్రామస్తులు బాధపడుతున్నారని, ఈ సమస్యల పరిష్కారం పై ఇక్కడి ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు తెలిపారు. పైన తెలియజేసిన సమస్యలన్నింటిపై మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని గోకవరం మండల జనసేన పార్టీ తరఫున కోరుతున్నట్లు తెలిపారు.

# 28 ఏళ్ల మాదిగల ఆకాంక్షను నెరవేర్చాలి

## పార్లమెంట్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 1. (ప్రజాపాలన ప్రతినిధి) :28 ఏళ్ల మాదిగల ఆకాంక్షను నెరవేర్చాలని ఇప్పుడు జరిగే పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమవారం నరసరావుపేట పల్నాడు జిల్లాలో 7లిరోజు కొనసాగుతున్న నిరసన దీక్షలు. ఈ దీక్షకు అద్దంకి బాబు మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ నీరసన్న దీక్ష గుంటూరు ఉమ్మడి జిల్లా కార్యవర్గ కార్యవర్గ సభ్యులు పాల్గన్నారు. ఈ ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ 28 ఏళ్ల మాదిగ జాతి చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను నెరవేర్చి ప్రస్తుతం నడుస్తున్న పార్లమెంట్ సమావేశాల్లోనే చట్టబద్ధత కల్పించి న్యాయం చేయాలని, లేనిపక్షంలో మోసం చేసే దృక్పథాన్నే అవలంభిస్తే బిజెపిపై యుద్ధాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. వర్గీకరణ న్యాయమని భావిస్తూ మాకు మద్దతు ఇచ్చే పార్టీలు మద్దత్తు వరకే సరిపెట్టకుండా తమ ప్రణాళికను సిద్ధం చేసి పార్లమెంటులో మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని మాదిగలకు ఇచ్చిన మాటకు కట్టుబడి తమ చిత్తశుద్ధిని నిలుపుకోవాలని అద్దంకి బాబు మాదిగ అన్నారు పల్నాడు జిల్లా నరసరావుపేట కేంద్రంలో చిరుగురి నాగరాజు మాదిగ వినుకొండ లినియోజకవర్గ ఇన్చార్జి చిరుగురి నాగరాజు మాట్లాడుతూలి ప్రస్తుతం నడుస్తున్న పార్లమెంటు సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు నిరసన దీక్షలు చేపట్టామని తెలిపారు. గుండాల నగేష్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ద్వారానే మాదిగ మాదిగ ఉపకులాలు భవిష్యత్ ఆధారపడి ఉన్నదని దశాబ్దాల కాలంగా ఉమ్మడి రిజర్వేషన్ విధానం వలన రిజర్వేషన్ల ఫలాలు అన్ని ఏకపక్షంగా సోదర మాలలే దోసుకున్నారని, ఎస్సీలలోని అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం ఎవరి వాటా వారికి రావాలంటే ఏ బి సి డి వర్గీకరణ జరగాలని అన్నారు. వర్గీకరణ సాధన కోసం 28 సంవత్సరాలుగా పోరాడుతున్న ప్రభుత్వాలు పార్టీలు రాజకీయ గ్రామాలు ఆడుతూ మోసగిస్తున్నాయని మండిపడ్డారు. బిజెపి ఇచ్చిన మాటకు కట్టుబడి పార్లమెంట్లో బిల్లు పెట్టాలని లిటిడిపి లివైసిపిలి ఇతర రాజకీయ పక్షాలు కేంద్ర ప్రభుత్వ మోసాన్ని ఎండగడుతూ పార్లమెంట్లో మాదిగల ఆవేదనను బలంగా వినిపించి తమ చిత్తశుద్ధిని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయ సాధన కోసం జరగబోయే పోరాటంలో మావికలాంగ సమాజాన్ని భాగస్వామ్యం చేస్తూ పోరాటాన్ని ఉధృతం చేస్తామని కాలయాపన చేయకుండా తక్షణమే బిల్లు పెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు.

ఈ నిరసన దీక్షలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సీనియర్ నాయకులు కనుమూరి కోటేశ్వరరావు మాదిగ ఎంఎస్పి జిల్లా అధికారి ప్రతినిధి , మల్లవరపు బాబు మాదిగ నరసరావుపేట నియోజకవర్గం ఇన్చార్జి , తాళ్లూరి దేవదానం మాదిగ రొంపిచర్ల మండల నాయకులు , సిరిమల నిరీక్షణ మాదిగ , తానికొండ రాంబాబు మాదిగ , నందిగం సాగర్ బాబు ఆర్టిస్టు , మక్కిన పుట్టయ్య మాదిగ, రొంపిచర్ల మండల అధ్యక్షుడు మల్లవరపు దేవదానం మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పింఛన్ల పంపిణీ



రాజుపాలెం పజాపాలన :ఆదేశాలు మేరకు అర్హులైన లబ్ధిదారుల కు గడప గడప కు తిరిగి పింఛన్లు పంపిణీ చేయు కార్యక్రమంలో భాగంగా ఈ రోజు రాజుపాలెం మండలం అంచుల వారి పాలెం గ్రామంలో సర్పంచ్ లిఅంచుల రామాంజనేయులులి గారు ఆధ్వర్యంలో నూతనంగా మంజూరు అయిన పింఛన్లు పంపిణీ చేసిన దొంతి రెడ్డి సునీత శ్రీనివాస్ రెడ్డి గారు, శివారెడ్డి గారు, తలుపుల శ్రీనివాసరావు గారు, వైస్ హరి సూరమ్మ నాగేశ్వరరావు గారు, వేపూరి స్వామి శంకర్రావు గారు. అనంతరం ప్రజలకు ప్రభుత్వ పరంగా అందుతున్న సంక్షేమ పథకాల గురించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ గలాభ ధన లక్ష్మి, డబ్బారి ఆయేరయ్య, సెక్రటరీ ముక్తార్, వెల్ఫేర్ అసిస్టెంట్ నవ్య, గలబా రమణారావు మరియు సచివాలయం సిబ్బంది,వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి అన్ని ప్రభుత్వ పథకాలు అందజేయాలి: మండల తెలుగుదేశం పార్టీ



వీరులపాడు ఆగస్ట్1 ప్రజాపాలన ప్రతినిధి:తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ సాధారణంగా ఇచ్చే బి య్యంతో పాటు, ఉచిత బియ్యాన్ని కూడా అందించాలి.ఇంటి ముందుకే రేషన్ బియ్యం పేరుతో ప్రారంభిం చిన ఎండియూ వాహనాల ఆపరేటర్లు, వీధి చివర్లో/ఏదైనా సెంటర్లో వాహనం ఆపి బియ్యం పంపిణీ చే స్తున్నారు. ఈ పద్ధతిని సమీక్షించి ఇళ్ల వద్దకు తెచ్చి ప్ర భుత్వ ఉద్దేశ్యాన్ని అమలు చేయాలి. రేషన్ వ్యవస్థ ద్వారా ఇవ్వాల్సిన సరుకుల సంఖ్యను కూడా కుదిం చి బియ్యానికి మాత్రమే పరితం చేశారు. ఇది ఆహార భద్రత చట్టాన్ని తుంగలో తొక్కడమే అవుతుంది. బి య్యంతో పాటు కందిపప్పు, పంచధార సహా చిరుధా న్యాలు, గోధుమ పిండి వంటి గతంలో అమలైన అన్ని రకాల సరుకుల్ని కూడా రేషన్ వ్యవస్థలో కొనసాగించాలని మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తా సిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్ర జలకు తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి అన్ని ర కాల ప్రభుత్వ పథకాలు అందాయని ఇప్పుడున్న ప్ర భుత్వం చాలా పథకాలను కోత పెట్టిందని వారు ఆరో పించారు ఈ కార్యక్రమంలో చీదిరాల భారతరెడ్డి, దా ములూరి మధుసూధనరావు, గురజాల అజయ్ కు మార్,మల్లెల మాధవరావు కొప్పులకోటిరెడ్డి,కాపా రాంబాబు ,పసుపులేటి పుల్లారావు,,బెజ్జం వెంకటే శ్వ రరావు కొమ్మూరి శేషు,షేక్ దాదం తదితరులు పాల్గొ న్నారు

## అజాదీ కా అమృత మహోత్సవ్ కార్యక్రమం స్థిరస్థాయిగా గుర్తుండి పోయే విధంగా నిర్వహించాలి

**పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి**



పల్నాడు జిల్లా నరసరావుపేట ఆగస్టు 1 (ప్రజా పాలన ప్రతినిధి): ప్రజలలో స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు సందర్భంగా అవగాహన కల్పించే ఈ విధంగా, విద్యార్థులలో స్వాతంత్ర స్ఫూర్తిని నింపే విధంగా నరసరావుపేట మున్సిపల్ ఆఫీస్ నుంచి గజ్జల బ్రహ్మ రెడ్డి ఆస్పత్రి పల్నాడు బస్ స్టాండ్ కూడలి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ శంకర్ లో తేటి అన్నారు. ఆజాదీ కా అమృత మహోత్సవ్ హర్ ఘర్ కా తిరంగా కార్యక్రమంలో భాగంగా స్థానిక మున్సిపల్ ఆఫీస్ నుండి ర్యాలీగా బయలుదేరి పల్నాడు బస్ స్టాండ్ కూడలి నందుగల స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలకు మహాత్మాగాంధీ విగ్రహానికి, గడియారం స్తంభం వద్ద అంబేద్కర్ విగ్రహానికి అలాగే గుర్రం జాషువా విగ్రహానికి, బాబు జగజ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిరావు పూలే, మదర్ థెరిస్సా విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తారీకు నుండి 15వ తారీఖు వరకు ఆజాదీ క అమృత మహోత్సవం సందర్భంగా రోజుకి ఒక వైవిధ్యమైన, విభిన్న కార్యక్రమాలు జిల్లా లో చేపట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మండల్ హెడ్ క్వార్టర్స్ తాలూకా క్వార్టర్స్లో కూడా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రోజుకి ఒక కార్యక్రమం చొప్పున స్వాతంత్ర సమరయోధులు అని గుర్తు చేసుకుంటూ వ్యాసరచన పోటీలు, క్రీడలు, అవగాహన సదస్సులు కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ శివశంకర్ తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఆగస్టు 9వ తారీఖున 750 మీటర్ల జాతీయ పతాకాన్ని ఊరేగింపుగా ప్రదర్శించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం నరసరావుపేటలో చిరస్థాయిగా గుర్తుండి పోయేలా స్థానిక గాంధీ పార్క్ లో 90 అడుగుల పతాక ఆవిష్కరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి ప్రజలు అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా మరియు ఈ సంవత్సరం నరసరావుపేట జిల్లా కేంద్రంగా పల్నాడు జిల్లాను ప్రకటించడం పురస్కరించుకొని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ శ్యాం ప్రసాద్, డిఆర్ఓ, ఆర్ డి ఓ, పలు శాఖల జిల్లా అధికారులు ఎమ్మార్వో, కమిషనర్, ప్రజా సంఘాలు విద్యార్థులు పాల్గొన్నారు.



## తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయండి

**పల్నాడు జిల్లా "కలెక్టర్ శివ శంకర్ లో తేటి**



పల్నాడు జిల్లా, నరసరావుపేట. ఆగస్టు, 1.( ప్రజాపాలన ప్రతినిధి): జిల్లాలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నరసరావుపేట పట్టణంలోని పల్నాడు బస్టాండ్,ఇందిరా గాంధీ విగ్రహం వద్ద పల్నాడు జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తల్లిపాల వారోత్సవాలకు ఇస్తున్న ప్రాధాన్యతను మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులు వివరించారు. సోమవారం నుండి ఆదివారం వరకు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు గర్భవతులు,బాలింతల తోపాటు ప్రజలందరికీ అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డలకు తల్లి నుండి వచ్చే ముర్రిపాలను ఆరు నెలల పాటు ఇవ్వడం వల్ల తల్లి బిడ్డ ఆరోగ్యం గా ఉంటారని పేర్కొన్నారు. వారిలో వ్యాధి నిరోధక శక్తి కూడా పెరుగుతుందన్నారు. దీనిపై ప్రపంచ వ్యాప్తంగా అవగాహన కల్పించే కార్యక్రమాలను వారం రోజులు పాటు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అధికారిని డాక్టర్. శోభారాణి, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి అరుణ, అంగన్వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి షేక్ క రీముల్లా జన్మదిన వేడుకలలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ ఆగస్టు 1 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం లో తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి లాయర్ కరీముల్లా జన్మ దిన వేడుకలు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా కరీముల్లా కేక్ కోసి అందరికీ పంపిణీ చేశారు అనం త రం డివిఆర్ ఏరియా హాస్పిటల్ నందు రోగులకు పం డ్లు, రొట్టె పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమం లో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజ లు తదితరులు పాల్గొన్నారు

## పేదవాడికి ఇచ్చే రేషన్ బియ్యం మీద కూడా రాజకీయాలు చేస్తున్నారు: మాజీ ఎమ్మెల్యేతంగిరాలసౌమ్య



నందిగామ ఆగస్ట్ 1 ప్రజాపాలన ప్రతినిధి:రేషన్ బి య్యం పంపిణీలో మోసం, రేషన్ కార్డుల తొలగింపు, నాణ్యత లేని వస్తువుల పంపిణీ, రేషన్ కోటాలో కోత, రేషన్ షాపులో ఇచ్చే కందిపప్పు, పంచధార ధరల పెంపు, రేషన్ బియ్యం అక్రమ రవాణా, ఉచిత బి య్యాన్ని అందరికీ పంపిణీ చేయాలని తెదేపా నేత లతో కలిసి మాజీ శాసనసభ్యురాల తంగిరాల సౌమ్య స్థానిక తాసిల్దార్ ఎల్ నరసింహారావు కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూదిగువ మధ్యతరగతి పేదరికంలో మగ్గిపోతున్న వారికి ఆహార భద్రత అందించాలనే ఉద్దేశం తో 2013 లో కేంద్ర ప్రభుత్వం మొదలుపెట్టి ఎన్.ఎఫ్.ఎస్. ఏ కార్డులు కూడా మంజూరు చేసిందన్నారు80 శాతం పేదరికం వుంటే 50 శాతం కేంద్ర ప్రభుత్వం ఇస్తే 30 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు బియ్యంతో పాటు కం దిపప్పు పంచదార పామాయిల్ తదితర వస్తువులు అందజేశామని ఆమెతెలిపారుఇపుడుకేవలంబియ్యం మాత్రమే ఇస్తున్నారు.చిల్లర రాజకీయాలు మాని పే దవాడి కడుపు నింపే విధంగా పనిచేయండి. ఇవన్నీ కూడా తిరిగి రేషన్ షాపుల్లో ఇవ్వాలని డిమాండ్ చే శారు

## పల్నాడు డ్రైవింగ్ స్కూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



నరసరావుపేట. ఆగస్టు 1 ( ప్రజా పాలన ప్రతినిధి): నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామంలో పల్నాడు డ్రైవింగ్ స్కూల్ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , సోమవారం ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పలనాడు డ్రైవింగ్ స్కూల్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డ్రైవింగ్ నేర్చుకోవడానికి చక్కటి వాతావరణం ఏర్పాటు చేశారని ప్రతి ఒక్కరు డ్రైవింగ్ నేర్చుకుంటే భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు కావలసిన మెలకువలను, డ్రైవింగ్ రూల్స్ నేర్పిస్తారని తెలిపారు. షేక్ జిలాని ఈ డ్రైవింగ్ స్కూల్ ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు షేక్ జిలాని మాట్లాడుతూ పల్నాడు డ్రైవింగ్ స్కూల్లో అన్ని వసతులతో డ్రైవింగ్ నేర్పిస్తామని, యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేశామని డ్రైవింగ్ సంబంధించిన క్లాసులు కూడా నిర్వహిస్తామని తెలిపారు. డ్రైవింగ్ నేర్చుకుంటూ కారుకు సంబంధించిన చిన్న చిన్న లోపాలను సరిచేసే విధంగా కూడా ట్రైనింగ్ ఇస్తామని జిలాని తెలిపారు. పట్టణం మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలోజొన్నలగడ్డ గ్రామ నాయకులు మీడియా ప్రతినిధుల పాల్గొన్నారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB | SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 02, ఆగష్టు 2022

# పరస్పర విరుద్ధ పోకడలు

సర్వోన్నత న్యాయస్థానం ఎగ్జిక్యూటివ్ కోర్టుగా ఎలా మారిపోయిందో ఈ తిరోగమన తీర్పు తెలియచేస్తోంది. ప్రజలపై విరుచుకుపడుతున్న ప్రభుత్వం బారి నుండి రాజ్యాంగ హక్కులను పరిరక్షించు కోవడానికి కోర్టు చర్యలు తీసుకుంటున్న ఉదాహరణలు వున్నప్పటికీ ఈ తిరోగమన ధోరణి కూడా క్రమంగా బలాన్ని పుంజుకోవడం కల్లోలపరిచే వాస్తవంగా వుంది. కేవలం వారం రోజుల వ్యవధిలో సుప్రీం కోర్టు రెండు తీర్పులు ఇచ్చింది. ఈ తీర్పుల్లో పరస్పర విరుద్ధమైన పోకడలు స్పష్టంగా ప్రదర్శితమయ్యాయి. ఆల్ట్ న్యూస్ జర్నలిస్టు మహ్మద్ జుబేర్‌పై పలు ఎఫ్ఐఆర్‌లు నమోదైన కేసులో జస్టిస్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎ.ఎస్.బొపన్నలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం తీర్పు చెబుతూ, అర్నేష్ కుమార్ కేసులో అత్యున్నత న్యాయస్థానం రూపొందించిన మార్గదర్శకాలకు, చట్టాలకు అనుగుణంగా అరెస్టు చేసే అధికారాలను కచ్చితంగా పరిమితంగా ఉపయోగించాలని స్పష్టం చేసింది. ‘‘అరెస్టును ఒక శిక్షా సాధనంగా ఉద్దేశించకూడదని, ఉపయోగించరాదని, ఎందుకంటే దీనివల్ల తలెత్తే ఫలితాలు క్రిమినల్ చట్టమైన వ్యక్తిగత స్వేచ్ఛను కోల్పోవడం వల్ల ఎదురయ్యే అత్యంత తీవ్రమైన పర్యవసానాలకు దారి తీస్తాయని పేర్కొంది. ఈ తీర్పుతో, పోలీసు అధికారాలను ఏకపక్షంగా ఉపయోగించడానికి వ్యతిరేకంగా సుప్రీం కోర్టు కీలక దెబ్బ వేసింది. పౌరుల ప్రాథమిక హక్కులను సమర్థించింది. రాజ్యాంగాన్ని సమర్ధిస్తూ వ్యవహరించాల్సిన సుప్రీంకోర్టు నుండి ఊహించింది ఇదే. అయితే రెండు రోజుల తర్వాత, మనీ లాండరింగ్ నివారణా చట్టం, 2022 రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ, దాఖలైన పలు పిటిషన్లపై త్రిసభ్య ధర్మాసనం మరో తీర్పును వెలువరించింది. సోదాలు, స్వాధీనం, అరెస్టులు, ఆస్తుల జప్తు వంటి విషయాల్లో సిఆర్‌పిసి (క్రిమినల్ ప్రొసీజర్ కోడ్) నిబంధనలను పాటించని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇ.డి)కు విస్తృతాధికారాలను ఇచ్చిన చట్ట నిబంధనలన్నింటిని జస్టిస్ ఎ.ఎం.ఖాన్‌విల్కర్, జస్టిస్ దినేష్ మహేశ్వరి, జస్టిస్ సి.టి.రవి కుమార్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం సమర్థించింది. ఇ.డి అంటే పోలీసులు కాదని, అందువల్ల వారు సిఆర్‌పిసి నిబంధనలను అనుసరించనక్కరలేదని కోర్టు సమర్థించింది. అంటే, పోలీసు అధికారి ముందు చేసిన ప్రకటన మాదిరిగా కాకుండా నిందితుడు ఇ.డి అధికారుల ముందు చేసిన ప్రకటన కోర్టులో ఆమోదించదగ్గది. నిందితునికి బెయిల్ ఇవ్వడానికి ఈ రెండు షరతులు లేదా పరిస్థితులు సరైనవేనని కోర్టు సమర్థించింది. ఆమె లేదా అతడు ఎలాంటి నేరానికి పాల్పడలేదని తెలియచేయాలి. అలాగే భవిష్యత్తులో కూడా ఎలాంటి నేరాలకు పాల్పడబోమని కోర్టును సంతృప్తిపరచాల్సి వుంటుంది. దీనివల్ల నిందితునిపైనే నిర్దోషినని రుజువు చేసుకునే భారం వుంటుంది. పైగా నిందితునికి ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఇసిఐఆర్) కాపీని ఇవ్వడం తప్పనిసరి కాదని కూడా కోర్టు పేర్కొంది. పోలీసులు దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ కాపీలా నిందితుడికి దీన్ని ఇవ్వాల్సిన అవసరం లేదని, ఇది అంతర్గత పత్రమని పేర్కొంది. ఏకపక్షంగా తనదైన రీతిలో వ్యవహరించడానికి ఇ.డి కి వెసులుబాటు కల్పిస్తున్న ఇతర నిరంకుశ నిబంధనలన్నింటినీ కూడా కోర్టు సమర్థించింది. ఈ తీర్పు ఇవ్వడం ద్వారా, ఏకపక్షంగా అరెస్టులు, ఆస్తుల జప్తు, బెయిల్ ఇవ్వకపోవడం వంటి చర్యలు పౌరులపై తీసుకోవడానికి, తద్వారా వారి పౌర స్వేచ్ఛలపై తీవ్రమైన దాడి చేయడాన్ని కూడా కోర్టు చట్టబద్ధం చేసింది.సర్వోన్నత న్యాయస్థానం ఎగ్జిక్యూటివ్ కోర్టుగా ఎలా మారిపోయిందో ఈ తిరోగమన తీర్పు తెలియచేస్తోంది. ప్రజలపై విరుచుకుపడుతున్న ప్రభుత్వం బారి నుండి రాజ్యాంగ హక్కులను పరిరక్షించుకోవడానికి కోర్టు చర్యలు తీసుకుంటున్న ఉదాహరణలు వున్నప్పటికీ ఈ తిరోగమన ధోరణి కూడా క్రమంగా బలాన్ని పుంజుకోవడం కల్లోలపరిచే వాస్తవంగా వుంది. గుల్బర్గా సొసైటీ కేసులో జకియా జాఫ్రి, తీస్తా సెతల్వాద్‌లు పెట్టుకున్న పిటిషన్‌పై జస్టిస్ ఖాన్‌విల్కర్ నేతృత్వం లోని ఇదే త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పు ఇటీవల కాలంలో వచ్చిన అత్యంత అధ్వాన్నమైన తీర్పుల్లో ఒకటి. వారి అప్పీల్‌ను బెంచ్ తిరస్కరిస్తూ, ‘‘ఆమె (జకియా జాఫ్రి) మరొకరి ఆదేశాల మేరకే ఇలా వ్యవహరిస్తోంది.’’ అని పేర్కొనడం ద్వారా కొంతమంది వ్యక్తుల ఉద్దేశాలను అనవసరంగా ప్రస్తావించేందుకు బెంచ్ సిద్ధపడిందని సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి మదన్ లోకుర్ పేర్కొన్నారు. హత్యకు గురైన తన భర్త ఎహసాన్ జాఫ్రికి న్యాయం జరగాలని పోరాడుతున్న జకియా జాఫ్రికి సాయపడుతున్న తీస్తాపై అనుచితంగా వ్యాఖ్యలు చేశారు. ‘‘నీచ ప్రయోజనాల కోసం సమస్య అలాగే మండుతూ వుండాలని కొంతమంది వ్యక్తులు కోరుకుంటారు. కానీ నిజం చెప్పాలంటే, ఇటువంటి దుర్వినియోగ క్రమంతో ప్రమేయమున్న వారిని అదుపులోకి తీసుకుని చట్ట ప్రకారం ముందుకు సాగాల్సి వుంది.’’ అని న్యాయమూర్తులు పేర్కొన్నారు. ఆ రకంగా, సుప్రీం కోర్టుకు అప్పీల్ చేసుకున్న సహ పిటిషనర్ తీస్తా సెతల్వాద్‌ను అరెస్టు చేసేందుకు గుజరాత్ పోలీసులకు పరోక్షంగా కోర్టు లైసెన్స్ ఇచ్చింది. ఈ కేసులో ఆమె తరపు వాదనను కనీసం వినకుండానే అరెస్టు చేశారు. మొత్తంగా సర్వోన్నత న్యాయస్థానం దిగ్బంధంలో వుంది. న్యాయమూర్తుల నియామకంలో ప్రభుత్వం జోక్యం చేసుకోవడంతో మొదలుపెడితే న్యాయ వ్యవస్థను వక్రీకరించేందుకు అన్ని రకాల ప్రయత్నాలూ జరుగుతున్నాయి. ఇటీవలే, బిజెపి మాజీ ప్రతినిధి నూపుర్ శర్మ వ్యవహార శైలిపై ద్విసభ్య ధర్మాసనం మౌఖికంగా చేసిన అధ్వాన్నమైన వ్యాఖ్యలతో సామాజిక మాధ్యమాల్లో, సంఘి ప్రెస్‌లో ఇద్దరు న్యాయమూర్తులపై దుష్ప్రచారం జరిగింది. ఇటువంటి దారుణమైన దుర్వినియోగాన్ని విడనాడాలి. నిరంకుశ మతోన్మాద ప్రభుత్వ పద్ధతులు, మార్గాలకు అనుగుణంగానే హెచ్చరిక కూడా చాలా స్పష్టంగా వుంది. అత్యున్నత న్యాయ వ్యవస్థ ఈ ముప్పులను మరింత ధైర్యసాహసాలతో, కృతనిశ్చయంతో ఎదుర్కొనగలదని ఈ దేశ ప్రజలు కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారు.

# ప్రైవేటీకరణతో ధ్వంసమౌతున్న మహానగరం



విశాఖపట్నం అంటే ఆర్కె బీచ్ అనో, కైలాసగిరనో కాదు. అలాగే పెద్ద పెద్ద హొటళ్లు, షాపింగ్ మాల్స్, స్టార్ హాస్పిటళ్లు, హైమాక్స్ థియేటర్లు, 30 అంతస్తుల భవనాలో కాదు. నేడు పాలకులు అభివృద్ధికి వీటినే కొలమానాలుగా చూపిస్తున్నారు. అంతేకాదు. విశాఖపట్నాన్ని నేనంటే నేను అభివృద్ధి చేశానంటూ గతంలో కాంగ్రెస్, నేడు బిజెపి, టిడిపి, వైసిపి తెగ పోటీపడి ప్రచారం చేస్తున్నాయి. వాస్తవం ఏమిటి?మహా విశాఖపట్నం దేశాభివృద్ధికి ఒక రోల్ మోడల్‌గా స్వాతంత్ర్యానంతరం ఆవిర్భవించింది. ప్రభుత్వ పెట్టుబడితో అనేక ప్రభుత్వ రంగ సంస్థలు, వ్యవస్థలు, సర్వీసులు, శాఖలు, సామాజిక మౌలిక సదుపాయాలు నెలకొల్పబడ్డాయి. వీటి ఆధారంగా ప్రైవేట్ రంగంలో పరిశ్రమలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు వంటివి ఏర్పడ్డాయి. స్థూలంగా చెప్పాలంటే మొత్తం విశాఖ ఆర్థికాభివృద్ధి కి, ప్రజలకు ఆయువు పట్టు గాను ఉత్తరాంధ్రకు జీవగర్రగా ఇవి వెలుగొందుతున్నాయి. నేడు ప్రైవేటీకరణ విధానాలతో ఈ సంస్థలపై దాడి తీవ్రమైంది. హిందూస్థాన్ జింక్‌ను వేదాంతానికి అమ్మేసి మూసేశారు. డిసిఐని నాలుగు ముక్కలు చేసి పోర్టుల్లో కలిపి ఉన్న పోర్టును దశల వారీగా అమ్మేస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ని అమ్మకానికి పెట్టారు. అదేమంటే స్టీల్ ప్లాంట్‌ని అమ్మేస్తే మీక్కేంటి నష్టం? ప్రైవేటీకరణ ద్వారానే అభివృద్ధి జరుగుతుందని కేంద్ర మంత్రులు ఎదురు దాడికి దిగుతున్నారు. ఎట్లాగైనా ప్రభుత్వ సంస్థలన్నింటిని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టటానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. ఇవే జరిగితే విశాఖ నగరం జవసత్వాలు నిర్వీర్యం అవుతాయి. 75 ఏళ్ల నుండి ప్రభుత్వ పెట్టుబడితో జరుగుతున్న క్రమ అభివృద్ధి కాస్తా ధ్వంసమౌతున్నది.

ప్రభుత్వ పెట్టుబడితో మహానగరంగా మారిన తీరుకళింగ సామ్రాజ్యం కింద ఒక చిన్న మత్స్య గ్రామంగా విశాఖపట్నం ప్రారంభమైంది. తూర్పు సముద్ర తీరంలో ఉండటంతో బ్రిటీష్ వారికి చాలా ముఖ్యమైన ప్రాంతంగా దీనిని మలుచుకున్నారు. బ్రిటీష్ కాలంలోనే 1866లో మున్సిపాలిటీగా ప్రకటించబడిరది. 1933లో పోర్టు ప్రారంభమైంది. ఇదేకాలంలో ఈస్ట్ కోస్ట్ రైల్వే లైన్లు విశాఖ మీదుగా ప్రారంభమయ్యాయి. ఆంధ్రా యూనివర్శిటీ, కింగ్ జార్జ్ ఆసుపత్రి స్థాపించారు. ఇవన్నీ బ్రిటీష్ వలస ప్రభుత్వ పెట్టుబడితో నిర్మాణం జరిగాయి. సింధియా షిప్ యార్డు, కాల్‌టెక్స్ ఆయిల్ కంపెనీ ప్రైవేట్ సంస్థల ఆధ్వర్యంలో నిర్మించబడ్డాయి. 1951 నాటికి లక్ష జనాభాకి విశాఖపట్నం చేరింది.స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1947 నుండి 1990 వరకు ప్రభుత్వ పెట్టుబడితో విశాఖ నగరం విస్తరణతో పాటు అభివృద్ధి చెందింది. రైల్వే, పోర్టు వంటివి స్వాతంత్ర్యం అనంతరం ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చాయి. ప్రైవేట్ ఆధీనంలో ఉన్న సింధియా షిప్‌యార్డు, కాల్‌టెక్స్ ఆయిల్ కంపెనీలను ప్రభుత్వం జాతీయం చేసి భారీగా పెట్టుబడులు పెట్టి విస్తరించింది.తూర్పు రక్షణ నౌకాదళానికి ప్రధాన కేంద్రంగా విశాఖపట్నాన్ని చేశారు. యుద్ధ నౌకల మరమ్మతు యార్డుతో పాటు అనేక డిఫెన్స్ కార్యకలాపాల శాఖలను నెలకొల్పారు. ఆ తరువాత భారత హెవీ ప్లేట్స్ అండ్ వెసల్స్ (బిహెచ్‌పివి), హిందుస్థాన్ జింక్, సింహాద్రి థర్మల్‌ప్లాంట్ తదితర సంస్థలు ప్రభుత్వ పెట్టుబడులతో నిర్మించారు. మత్స్యకారులకు ఫిషింగ్ హార్బర్ నిర్మించబడిరది. ఈ క్రమంలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన అనేక పరిపాలనా కార్యాలయాలు వచ్చాయి. ప్రభుత్వ బ్యాంకింగ్ వ్యవస్థ విస్తరించబడింది. ప్రభుత్వ రంగంలో విద్య, వైద్య సదుపాయాలు పెంచబడ్డాయి. సామాజిక, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం పెట్టుబడులు పెంచింది.ఫలితంగా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు పెరుగుతూ వచ్చాయి. ఉత్తరాంధ్రతో పాటు ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా వలసలు బాగా వచ్చాయి. వీరిలో అత్యధిక మందికి సంఘటిత రంగంలో ఉద్యోగాలు కల్పించబడ్డాయి. ప్రభుత్వ రంగ పరిశ్రమల ఆధారంగా అనేక చిన్న తరహా పారిశ్రామిక కేంద్రాలు ప్రైవేట్ రంగంలో వచ్చాయి. వ్యాపార, వాణిజ్య, సేవా కార్యకలాపాల విస్తరణ జరిగింది. పెరుగుతున్న పట్టణీకరణను గమనించి రాష్ట్ర ప్రభుత్వం విశాఖ నగరాభివృద్ధి సంస్థ (ఉడా)ను 1978లో ఏర్పాటు చేసింది. అప్పటికే విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు నగరాల్లో పట్టణ భూ కేంద్రీకరణను నిరోధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పట్టణ భూ గరిష్ట పరిమితి చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ చట్టం పరిధిలో ఉన్న నగరాల్లో భూమి రేట్లు స్పెక్యులేట్ కాకుండా, కొద్దిమంది ఆధిపత్యం చెలాయించకుండా అందరికి అందుబాటులో ఉంచడం ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. ప్రభుత్వ భూముల్లోను, రైతుల నుండి భూములు సేకరించి ఉడా సంస్థ పెద్ద సంఖ్యలో లేఅవుట్లు వేసి అతి తక్కువ ధరలకు స్థలాలు కేటాయించటం ద్వారా నగరంలో అనేక మధ్యతరగతి కాలనీలు ఏర్పడ్డాయి. వీరంతా ప్రభుత్వ సంస్థల్లో పని చేసేవారే. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పనిచేసే వారంతా సహకార సంఘాలుగా ఏర్పడి భూములు సేకరించుకొని నివాస కాలనీల నిర్మాణం చేసుకున్నారు. ఈ రోజు నగరంలో వున్న ప్రముఖ కాలనీలన్నీ ఉడా లేదా ఉద్యోగుల సహకార రంగం ద్వారానే ఏర్పడినవి. పుట్టగొడుగుల్లా వెలిసిన రియల్ ఎస్టేట్ సంస్థల ద్వారా కాదు. ఇదే సందర్భంగా వలసలుగా వచ్చిన లక్షల మంది పేదలంతా ప్రభుత్వ భూముల్లో, కొండల మీద ఇళ్లు నిర్మించుకున్నారు. నేడు ఇవన్నీ మురికివాడలుగా కొనసాగుతున్నాయి. అసంఘటిత రంగంలో వున్న వీరంతా నేడు విశాఖ ఉత్పత్తి లోనూ, సేవల్లోను కీలక పాత్ర పోషిస్తున్నారు. 80వ దశకంలో స్టీల్‌ప్లాంట్ స్థాపనతో విశాఖపట్నం స్వరూపమే మారిపోయింది. రూ. 5 వేల కోట్ల పెట్టుబడి, 25 వేల మందికి ప్రత్యక్ష ఉపాధితో ప్రస్థానం ప్రారంభించబడిరది. దీంతో ప్లాంట్ చుట్టూ లక్షల ప్రజల బతుకులు అల్లుకున్నాయి. తిరిగి విశాఖ నగరంలో వందల పరిశ్రమలు నెలకొల్పటానికి, వ్యాపార వాణిజ్య, సేవా రంగాల విస్తరణకు దోహదపడటమే కాకుండా దేశంలో విశాఖ ఒక పెద్ద పారిశ్రామిక మహా నగరంగా మారటానికి, ఆర్థిక స్థిరత్వానికి, పట్టణీకరణ స్థాయి పెరగటానికి స్థిరమైన పునాది వేసింది.

**అభివృద్ధి అంటే స్టీల్ టౌన్‌షిప్**

నగరం అంటే ఎలా ఉండాలి, అందులో ప్రజల జీవన విధానం, మౌలిక సదుపాయాలు ఎలా ఉండాలో విశాఖ స్టీల్ ప్లాంట్ యొక్క టౌన్‌షిప్ ను చూస్తే తెలుస్తుంది. 75 ఏళ్ల స్వతంత్ర భారతావనికి, ప్రజల అభివృద్ధికి ఒక నమూనాగా ఉంటుంది. 3 వేల ఎకరాల్లో, 12 సెక్టార్లలో 30 వేల మందికి నివాస యోగ్యమైనదిగా నిర్మించారు. ప్రతి సెక్టార్‌కి ఒక షాపింగ్ కాంప్లెక్స్, పార్క్ ఉంటుంది. పెద్ద పెద్ద పార్కులు, క్రీడా మైదానాలు, ఇండోర్ స్టేడియమ్‌లు, ఆడిటోరియమ్‌లు, జిమ్ములు, స్విమ్మింగ్ పూల్స్, గ్రంథాలయాలు, ఐదు అతి పెద్ద సామాజిక, సంక్షేమ ఫంక్షన్ హాళ్లు, నిర్వాసిత కాలనీలకు ప్రత్యేక సామాజిక భవనాలు వున్నాయి. 120 పడకల ఆసుపత్రి వుంది. 9 స్కూళ్లున్నాయి, వికలాంగులకు ప్రత్యేక స్కూల్ వుంది. అనేక రాష్ట్రాల వాళ్ళతో విభిన్న సంస్కృతులు, భాషలతో స్టీల్ టౌన్‌షిప్ ఒక మినీ భారత్‌ని తలపిస్తుంది. భూగర్భ విద్యుత్ కేబుల్, భూగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థల గురించి నరేంద్ర మోడీ ఇప్పుడు గొప్పగా ప్రచారం చేస్తున్నారు. 35 ఏళ్ల క్రితమే వీటిని స్టీల్ టౌన్‌షిప్‌లో నిర్మించారు. రెండు 0.5 టిఎంసి సామర్థ్య నీటి రిజర్వాయర్లు వున్నాయి. 24 గంటలు విద్యుత్ వుంటుంది. ప్రతి టన్నుకు ఒక మొక్క చొప్పున 75 లక్షల చెట్లు, మొక్కలతో...సుందరమైన, ఆహ్లాదకరమైన పర్యావరణాన్ని కలిగి ఉంది. స్టీల్‌ప్లాంట్‌కే కాదు ప్రతి ప్రభుత్వ సంస్థకి ఉద్యోగుల కోసం కాలనీలు నిర్మించబడ్డాయి. విశాఖ నగరంలో సుమారుగా నేడు ప్రభుత్వ సంస్థలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, సర్వీసుల కింద 25 వేల క్వార్టర్లు వున్నాయి. దేశంలో ప్రైవేట్ రంగంలో ఇటువంటి వ్యవస్థను మనం చూడలేం.

**నగరానికి జీవం ప్రభుత్వ సంస్థలు**

నేడు మహా నగరంలో సుమారు లక్ష మందికి పైగా...ప్రభుత్వ రంగ సంస్థలు, రక్షణ రంగం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్నారు. వీటిల్లో పని చేసి రిటైర్ అయిన వారు మరో 85 వేల మంది ఉన్నారు. విశాఖ అభివృద్ధి అంతా వీరి వినియోగం పైనే ఆధారపడి సాగుతున్నది. ఒక్క స్టీల్‌ప్లాంట్ ఉద్యోగుల వేతనాల నుండి నెలకు మార్కెట్ లోకి సుమారు రూ. 300 కోట్లు వినిమయం లోకి వస్తున్నది. మొత్తం ఈ రంగాల్లో పని చేసే ఉద్యోగుల నుండి చూస్తే సుమారు నెలకు రూ.1200 కోట్లు పైబడి మార్కెట్లో వినిమయం జరుగుతున్నది. వ్యాపార, వాణిజ్య రంగాలు, షాపింగ్ మాల్స్, రియల్ ఎస్టేట్, భవన నిర్మాణం, విద్య, వైద్యం, రవాణా, కమ్యూనికేషన్ వంటి అనేక ప్రైవేటు సంస్థలకు ప్రాణవాయువుగా వీరి వేతనాలు పనిచేస్తున్నాయి. ప్రైవేట్ సంస్థల వ్యాపారం పుష్కలంగా ఉండటంతో లక్షల మందికి వీటిల్లో ఉపాధి కల్పించబడింది. ఈ విధంగా విశాఖ నగరం ఒక మహా నగరంగా 20 లక్షల మందితో దేశంలో నేడు 17వ స్థానంలో ఉంది.కనుక ప్రభుత్వ రంగ సంస్థలంటే కార్మికులనే పరిమితమైన భావన సరికాదు. ప్రభుత్వ రంగ సంస్థలంటే ప్రజల జీవన విధానం. ప్రజలకు ఆదాయాన్ని పున:పంపిణీ చేసే వాహకాలు. ఆర్థిక పరిపుష్టి కలిగిన ఉన్నతమైన జీవితాన్ని అందించే సాధనాలు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్నాయి. నేడు దేశంలో ఉన్న ఢిల్లీ, ముంబాయి, కోల్‌కతా, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాలు మహా నగరాలుగా మారటానికి ప్రభుత్వ పెట్టుబడే మూలకారణం.ఈ ఆర్థిక పరిణామ క్రమాన్ని బిజెపి ధ్వంసం చేస్తున్నది. ఈ వ్యవస్థలను, రంగాలను, సంస్థలను బడా కార్పొరేట్ల పరం చేస్తున్నది. అందులో భాగంగానే విశాఖ నగరం లోని ప్రభుత్వ రంగ సంస్థలపై దాడి సాగిస్తున్నది. విశాఖ స్టీల్ ప్లాంట్‌ని అమ్మకానికి పెట్టింది. నగరం యొక్క ఆయువు పట్టును ధ్వంసం చేస్తున్నది. శ్రమ దోపిడీకి కేంద్రంగా మారుస్తున్నది. నగరాన్ని ప్రజల కోసం కాక ప్రైవేట్ పెట్టుబడుల లాభాల కోసం మారుస్తున్నారు. దీనివల్ల ఆర్థిక అసమానతలు తీవ్రతరమౌతాయి. ప్రజల జీవితాలు ఛిద్రమౌతాయి. ఈ విధ్వంసకర విధానం మహా విశాఖ నగరానికే కాదు యావత్ దేశ ఆర్థిక వ్యవస్థకే పెనుముప్పు కలిగిస్తున్నది.

# టై అండ్ డైలో ఇది ‘ఆంధ్రా పోచంపల్లి’

‘పోచంపల్లి’ అని గూగుల్‌లో సెర్చ్ చేస్తే... టై అండ్ డై శారీస్, డ్రెస్ మెటీరియల్ అమ్మకానికి సంబంధించి ముప్పై లక్షలకు పైగా రిజల్ట్స్ వస్తాయి! తెలంగాణ రాష్ట్రం, యాదాద్రి భువనగిరి జిల్లాలో అయిదు వేలలోపు జనాభా గల పోచంపల్లి నేడు టై అండ్ డై (ఇక్కత్) చేనేత, పట్టు వస్త్రాలకు ప్రపంచ రాజధాని. పోచంపల్లి టై అండ్ డైకి దాదాపు నూరేళ్ళ చరిత్ర ఉన్నప్పటికీ, 2005 నుంచి ప్రపంచ ప్రఖ్యాతి చెందింది. ఇందుకు ముఖ్య కారణం అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చొరవతో పోచంపల్లికి జియోగ్రాఫికల్ ఇండికేషన్ (జీఐ) లభించడం. ఈ గుర్తింపు ద్వారా ఈ వస్త్రాల తయారీ ప్రత్యేకతలకు మేధాపర మైన %--% చట్టబద్ధమైన హక్కులు లభించాయి. ఈ క్రమంలో పోచంపల్లిని యునైటెడ్ నేషన్స్ సంస్థ యూఎన్‌డబ్ల్యూటీఓ ‘పర్యాటకులు దర్శించదగిన గ్రామం’గా గుర్తించింది. కానీ ‘కొత్తూరు’ అని సెర్చ్ చేస్తే దాదాపు రిజల్ట్స్ నిల్! నిజానికి పోచంపల్లి వృక్షమైతే, కొత్తూరు అదే వృక్షపు బీజం! పల్నాడు జిల్లా, మాచర్ల రూరల్ మండలం, కొత్తూరు గ్రామం కేంద్రంగా టై అండ్ డై శారీస్, డ్రెస్ మెటీరియల్ వస్త్రాలను నేస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో టై అండ్ డై వస్త్రాలు రూపొందుతున్నది కొత్తూరులోనే!! సాధారణ చేనేత వస్త్రాలు, మిల్లు వస్త్రాలు తయారైన తదుపరి... వస్త్రాలపై రంగులు అద్దుతారు. అవి పై పై రంగులు. టై అండ్ డై విధానంలో వస్త్రం తయారీ పూర్వదశలోనే నూలు దారాలు వర్ణమయమవుతాయి. ముందుగా రూపొందించిన డిజైన్లకు అనుగుణంగా రంగులు అవసరం లేని చోట్ల రబ్బరుతో కట్టి(టై), అవసరమైన చోట్ల రంగులో ముంచుతారు (డై). రంగులలో రసాయనాల శాతం తక్కువ.వనూలు దారాల దశలోనే ఈ వస్త్రానికి సహజత్వం, మృదుత్వం, మన్నిక చేకూరుతాయి. మిల్లు యంత్రాలు టై అండ్ డైతో పోటీ పడలేవు. డిజైన్లను వినియోగదారుల అభిరుచిని బట్టి రూపొందిస్తారు. కనీస ధర పదివేల రూపాయలు. లక్ష రూపాయలు పలికే హుందాగా ఉండే టై అండ్ డై చీరలు ధరించడం వీఐపీలకు ఒక స్టేటస్ సింబల్. మైక్రోసాఫ్ట్, ఎయిర్ ఇండియా తదితర సంస్థలు తమ ఉద్యోగులకు ఈ వస్త్రాలను అధికారికంగా వాడుతూ ప్రోత్సహిస్తున్నాయి. జపాన్, యూఏఈ తదితర దేశాలు డ్రెస్ మెటీరియల్, కర్టెన్లు, బెడ్‌షీట్లు దిగుమతి చేసుకుంటున్నాయి. నూటికి నూరు శాతం డిమాండ్ ఉన్న పోచంపల్లి టై అండ్ డై విదేశీ మారక ద్రవ్యం, జీఎస్టీ సమకూర్చడంలో అగ్రగామిగా ఉంది. పోచంపల్లి వాస్తవానికి ఒక బ్రాండ్ ఇమేజ్. పోచంపల్లి బ్రాండ్ పేరుతో ఏటా దాదాపు రెండు వేల కోట్ల రూపాయలకు అమ్ముడవుతున్న టై అండ్ డై వస్త్రాలలో... పోచంపల్లి గ్రామంలో తయారయ్యే వస్త్రాలు అయిదు శాతం మాత్రమే! పుట్టపాక, గట్టుప్పల్, చండూరు, సిరిపురం, వెల్లంకి, కొయ్యలగూడెం తదితర పాత నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన గ్రామాలలో 75 శాతం తయారవుతాయి. మిగిలిన ఇరవై శాతం ‘ది నాగార్జున వీవర్స్ కో%--%ఆపరేటివ్ సొసైటీ కొత్తూరు’ ఆధ్వర్యంలో తయారవుతాయి.సాధారణ చేనేత వస్త్రకారుని నెలసరి రమారమి ఆదాయం అయిదు వేల రూపాయల కంటే తక్కువ. తెలంగాణలో పోచంపల్లి బ్రాండ్ వస్త్రకారుల ఆదాయం నెలకు రూ. 30 వేలు. అదే వస్త్రాన్ని కొత్తూరు కేంద్రంగా నేస్తున్న వస్త్రకారునికి నెలకు వచ్చే ఆదాయం పదివేల రూపాయలు మాత్రమే! దీనికి కారణం కొత్తూరు వస్త్రాలకు బ్రాండ్ ఇమేజ్ లేకపోవడమే!కొత్తూరు సొసైటీ పరిధిలోని గ్రామాల టై అండ్ డై నేతకారులు పోచంపల్లి, పుట్టపాక తదితర గ్రామాలకు వెళ్లి ముడి నూలును, సిల్క్‌ను కొనాలి. లేదా అక్కడ నుంచి ముడి నూలు తెచ్చిన వారి కోసం ఇక్కడ టై అండ్ డై చేసి, నేసి, అక్కడికి వెళ్లి ఇవ్వాలి. హైదరాబాద్‌కు దగ్గరగా ఉన్న పోచంపల్లి సహకార సంస్థల వారు, విడిగా వ్యాపార సంస్థలకు చెందిన వారు బెంగళూరు నుంచి డైరెక్టుగా సిల్క్ ముడి సరుకు తెప్పించుకుంటారు. పరిసర గ్రామాలకు నూలు ఇచ్చి తయారైన వస్త్రాన్ని వారే తీసుకెళ్లి దేశ విదేశాల్లో మార్కెటింగ్ చేసుకుంటారు.

## కొత్తగా మంజూరైన 40 పించన్‌లు పంపిణీ చేసిన ఎంపిటీసీ వేమిరెడ్డి కోటేశ్వరి



వీరులపాడు ఆగస్టు 1 ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలో వెల్లంకి గ్రామంలో కొత్తగా మంజూరైన ప్రభు త్వ పింఛన్లు ఒకటో తారీఖు నాడు పంపిణీ చేశారు ఈ పంపిణీ కార్యక్రమంలోగ్రామ కన్వీనర్ వేమిరెడ్డి నా రాయణరెడ్డి రెడ్డి ఉప సర్పంచ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గ్రా మ సచివాలయం వద్ద లబ్ధిదారులకు పంపిణీ చేశారుగ్రామ వైసిపి పార్టీ కన్వీనర్ మాట్లాడుతూ ఇంతగా ప్ర జలకు సంక్షేమ పథకాలు అందించే ఏకైక ప్రభుత్వం వై యస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రతి ఒక్కరూ వైయ స్ జగన్మోహన్ రెడ్డికి శాసనసభ్యులు డాక్టర్ మొండి తోక జగన్మోహనరావు రుణపడి ఉ ండాలని ఆయన ప్రజలను కోరారుఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ వైసీపీ నాయకులు మరియు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఇది ప్రభుత్వ సొమ్ము కాదు నా సొమ్ము అంటున్నా ఎయంసి ఇంచార్జ్ సెక్రటరి

రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని మార్కెట్ సేస్ సంపద అక్రమార్కుల పాలు... కాపాడాల్సిన అధికారులే మముళ్లకు ఆశపడుతుంటే ఎవరు కాపాడాలి వీరిపై చర్యలు ఎవరు తీసుకోవాలనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి కొండమోడు వద్ద ఏఎంసీ చెక్ పోస్ట్ అధికారులు సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు స్థానికులు ఆరోపణ చేస్తున్నారు.అధికారులే మద్యం మత్తులో లారీ డ్రైవర్లు పై దురుసుగా పవర్తిస్తునరిని వాపోయారు. అర్ధరాత్రి దాటిందంటే చాలు అక్రమార్కులు రెచ్చిపోతున్నారు ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా, ప్రకాశం ,గుంటూరు జిల్లా నుండి హైదరాబాద్ వైపుగా ధాన్యం, రెడ్ చిల్లి, పశుసంపద,ను భారీ వాహనాలలో అధికసంఖ్యలో తరలిస్తున్నారు ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యహరిస్తున్నట్లు గా కనిపిస్తుంది. దీన్నే ఆసరాగా తీసుకున్న ఏఎంసీ చెక్ పోస్ట్ లో పనిచేస్తున్న సూపర్వైజర్లు మార్కెట్ యార్డ్ సెక్రటరీల నిబంధనలు ఉల్లంగిస్తూ ప్రయివేటు వ్యక్తులను నియమించుకొని వారితో వసూళ్ల పర్వానికి తెరతీశారు. ఇంత జరుగుతున్న ఆ శాఖ ఇంచార్జ్ ఉ న్నతాధికారులు వీరిపై చర్యలు తీసుకోవడంలేదంటే వారి ప్రమేయం లేకుండాపోలేదని స్పష్టం అవుతోంది. పల్నాడు జిల్లాలోని నేకరికలు, కొండమోడు, పిడుగురాళ్ల పట్టణాలకు సంబంధించిన వ్యక్తులు ధాన్యం, రెడ్ చిల్లి, పశుసంపద వ్యాపారాలు చేస్తూ లక్షల రూపాయలు గడిస్తున్నారు,

## రేషన్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం



నరసాపురం, ఆగస్టు 1 (ప్రజాపాలన ప్రతినిధి) : రేషన్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు నరసాపురం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, పార్టీ సీనియర్ నేత, ఎన్నారై కొవ్వలి రామ్మోహన్ నాయుడుల ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రేషన్ బియ్యం పంపిణీలో మోసం, రేషన్ కార్డుల తొలగింపు, నాణ్యత లేని వస్తువుల పంపిణీ, రేషన్ కోటాలో కోత, రేషన్ షాపులలో ఇస్తున్న కందిపప్పు, పంచధార ధరల పెంపు, రేషన్ బియ్యం అక్రమరవాణా, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బియ్యాన్ని అందరికీ పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ తెదేపా నేతలు తహసిల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు మాట్లాడుతూ గత తెదేపా ప్రభుత్వ హయాంలో రేషన్ డిపోల ద్వారా బియ్యం, పంచదారతో పాటు 8 రకాల నిత్యావసరాలను పేద ప్రజలకు పంపిణీ చేసేవారని ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం కేవలం మూడు రకాల నిత్యావసరాలను మాత్రమే పంపిణీ చేస్తున్నారని ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం రేషన్ డిపోల వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. కొవ్వలి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్ ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ఆహార భద్రత చట్టానికి తూట్లు పొడిచారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి విపత్కర పరిస్థితిలో ఉన్న ప్రజలకు కేంద్ర ప్రభుత్వ ఉచిత బియ్యంతో పాటు రేషన్ షాపుల ద్వారా అన్ని రకాల నిత్యవసరాలను అందజేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పేదప్రజల తరపున తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ నేతలు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, వాతాడి ఉమామహేశ్వరరావు, అందే రామకృష్ణ, భూపతి నరేష్, షేక్ హుస్సేన్, ఎండి మౌలాలి, యర్రంశెట్టి నాగేశ్వరరావు, ఆకన సుబ్రమణ్యం, సంకు భాస్కర నాయుడు, బర్రె మురళి, తిరుమాని శశిదేవి, పెమ్మాడి శ్రీదేవి, బోరా చిన్నాయమ్మ, కావలిపురపు ధనలక్ష్మి, బస్వాని నాగమణి, కరణం రాంబాబు, కోరాడ పాపారావు, చెల్లబోయిన వాసుబాబు, మూస్కూడి రవి, మల్లాడి మూర్తి, గల్లా బాబ్జి, రేవు పద్మారావు, శంకరపు వెంకటేశ్వర్లు, శ్రీను, అడ్డగళ్ళ సీతయ్య, భోగిరెడ్డి ముత్యం, కడిమి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుంది





పల్నాడు జిల్లా నరసరావుపేట ఆగస్టు 1.( ప్రజా పాలన ప్రతినిధి.): అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఐఏఎస్ అన్నారు. పల్నాడు జిల్లాలో నూతనంగా జనవరి-2022 నుంచి జూలై -2022 వరకు లబ్ధిదారులకు 13 వేల ఆరు వందల మందికి నూతన పెన్షన్ అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి అన్నారు. సోమవారం స్థానిక నరసరావుపేటలోని భువనచంద్ర టౌన్ హాలులో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నూతన పెన్షన్ల పంపిణీ ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి వారికి సంక్షేమ పథకాలు అందించే విధంగా జనవరి నుంచి జూన్ వరకు అలాగే జూలై నుంచి డిసెంబర్ వరకు లెక్కకట్టి సంవత్సరంలో రెండు సార్లు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టారన్నారు. పింఛన్ యొక్క అవసరం, ప్రాధాన్యత అందరికీ తెలుసని ఆయన అన్నారు. అందులో భాగంగా జనవరి నుంచి జూలై వరకు చేసిన లబ్ధిదారులకు నేడు పెన్షన్ అందజేయడం జరిగిందన్నారు. సచివాలయ సిబ్బంది మున్సిపల్ శాఖ సిబ్బంది సమన్వయంతో పారదర్శకంగా లబ్ది దారులను గుర్తించడం జరిగిందన్నారు. కేవలం నరసరావుపేట మున్సిపల్ పరిధిలో 654 మందికి కొత్తగా పెన్షన్ అందజేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కొత్తగా పెళ్లైన జంటలకు కూడా రైస్ కార్డుల అందిన వెంటనే ఇంటి పట్టాలు అందజేసేందుకు భూసేకరణ చేసే విధంగా ఆదేశాలు జారీ చేసిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అమ్మ ఒడి కింద ఇచ్చే నగదును పిల్లల అవసరాల మేరకు వారికి ఉపయోగపడేలా ఉ పయోగించుకోవాలని ఆయన సూచించారు. నూతన జిల్లా ఏర్పాటు అయిన నాటి నుండి నేటి వరకు వివిధ పథకాల కింద సుమారుగా 663 కోట్లు రూపాయల లబ్ధి చేకూరిందని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్థం చేసుకొని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉ ందన్నారు. స్థానిక శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కులాలు, మతాలు, అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న దని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చడం వే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో సామాజిక పింఛన్లకు కేవలం నెలకు రూ- 400 కోట్లు మాత్రమే నెలకు ఖర్చు చేసేదని నేడు నెలకు 1500 కోట్ల రూపాయలు మేర రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లు అందజేయడం జరుగుతున్నదని అన్నారు. అంతేకాకుండా గతంలో కేవలం 39 లక్షల మంది కి మాత్రమే పింఛన్లు అందేవని రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత 63 లక్షల మందికి సామాజిక పింఛన్లు నెలనెలా అందిస్తున్నామని ఆయన తెలిపారు. అంతేకాకుండా పింఛన్లను నెలకు రెండు వేల నుంచి 2500 రూపాయలకు పెంచడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్ర వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గతంలో మాదిరిగా జన్మభూమి కమిటీల దగ్గరకు వెళ్లి నుంచునే పరిస్థితి లేదు:ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల ఆగస్ట్ 1 ప్రజా పాలన ప్రతినిధి వైసిపి ప్ర భుత్వం ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వ కా ర్యక్రమంలో భాగంగా కంచికచర్ల పట్టణంలో స్థానిక ఎ మ్మెల్యే మొండితోక జగన్మోహనరావు ఈ కార్యక్రమాని కి గత వారం నుంచి శ్రీకారం చుట్టి ప్రజల వద్దకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటికి పరిష్కా రాలను చూపించారు అదే క్రమంలో సోమవారం కూ డా ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్దకు వెళ్లి ప్ర జా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగు తున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జరిగిన సంక్షేమ పథకాలు వైయ స్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అమలవుతున్న సంక్షే మ పథకాలను ప్రజలు బేరీజు వేసుకోవాలని ఆయన సూచించారు గత ప్రభుత్వ హయాంలో ప్రజలు జన్మ భూమి కమిటీల వద్దకు వెళ్లి నుంచొని సమస్యలకు ఏకరువు పెట్టాల్సిన పరిస్థితి ఉండేదని అన్నారు కానీ ప్రస్తుత ప్రభుత్వంలో వాలంటీర్లు సచివాలయ ఉద్యో గులు ప్రజల వద్దకు వెళ్లి కావలసినటువంటి సౌకర్యా లను ఇంటివద్దకే తీసుకువస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారుఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరి చిన 90% హామీలను అమలు చేసి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మంచి ముఖ్యమంత్రిగా పేరు తెచ్చు కు న్నారన్నారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప స ర్పంచ్, ఎంపీపీ -జడ్పిటిసి ,ఎంపీడీవో ,ఎమ్మార్వో, స చివాలయ సిబ్బంది -వాలంటీర్లు స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కొత్తగా మంజూరైన1910 పెన్షన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు



నందిగామ ఆగస్టు1 ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్ర ప్ర భుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కొత్త పెన్షన్ లు మంజూరు చేశాయి దానిలో భాగంగా నియోజకవర్గానికి కూడా 1910 నూతన పెన్షన్ లు మంజూరు అయ్యాయని స్థానిక ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు పేర్కొన్నారు మంజూరైన పెన్షన్ల ఒకటో తారీఖు నాడు నియోజకవ ర్గంలోని నాలుగు మండలాల్లో ఆయన మంజూరు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం లోని ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకా లను ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అమ లు చేస్తున్నారని , అన్ని వర్గాల -రంగాల ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా అర్హతే ప్రామాణికంగా పథకాలను అ మలు చేస్తున్నారని తెలిపారు , గత ప్రభుత్వాలు కు భిన్నంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలన సాగిస్తు న్నారని , ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నిల బెట్టుకుంటూ అనతి కాలంలోనే మంచి ముఖ్యమంత్రి గా పేరు తెచ్చుకున్నారన్నారుఈ కార్యక్రమంలో చంద ర్లపాడు ఎంపీపీ వేల్పుల ఏసమ్మ , జడ్పిటిసి ముక్క పాటి నరసింహారావు, సర్పంచ్ కస్తాల పున్నమ్మ , కం చికచర్ల సర్పంచ్ వేల్పుల సునీత , ఉప సర్పంచ్ వేమ సురేష్ బాబు , జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి ,వైస్ ఎంపీ పీ బండి మల్లికార్జున రావు , వీరులపాడు ఎంపీపీ కో టేరు లక్ష్మి , జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య , షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం , పార్టీ నాయకు లు పరిటాల రాము , రాయల నరసింహారావు , యార్ల గడ్డ సత్యనారాయణ ప్రసాద్ , కందుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పరిశీలన



బాపట్ల జిల్లా ప్రజాపాలనప్రతినిధి:స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించుటకు సిద్ధం చేస్తున్న పెరేడ్ గ్రౌండ్ ను పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కోన రఘుపతి మరియు బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్.ది:15.08.2022 న జరగబోయే స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి బాపట్ల జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణంలో సిద్ధం చేస్తున్న పెరేడ్ గ్రౌండ్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కోన రఘుపతి మరియు బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్., ఇరువురు పరిశీలించినారు. పెరేడ్ గ్రౌండ్ లో జరుగుతున్న పనులను మరియు స్టేజ్ నిర్మాణ పనులను ఇరువురు పరిశీలించి, పోర్ట్ వాల్ ను ఎటువైపు ఏర్పాటు చెయ్యాలి, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తెలిజేసే శకటాలను ఎటువైపు నుండి గ్రౌండ్ లోకి ప్రవేశించాలి, స్టాల్స్ ఎక్కడ ఏర్పాటు చెయ్యాలి అను పలు విషయాల గురించి ఇరువురు చర్చించుకున్నారు అనంతరం జిల్లా ఎస్పీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి లు మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఏర్పడిన తరువాత మొట్ట మొదటి సారిగా నిర్వహిస్తున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి పెరడ్ గ్రౌండ్ ను సిద్ధం చేస్తున్నామని, స్టేజ్ మరియు గ్రౌండ్ పనులను పరిశీలించామని, జిల్లాలో మొట్ట మొదటి సారిగా నిర్వహిస్తున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుటకు, వేడుకలను వీక్షించడానికి వచ్చే ప్రజలకు ఏటువంటి అసౌకర్యము కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపినారుఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ మహేష్ , బాపట్ల . శ్రీనివాస రావు, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అడ్మిన్ శ్రీకాంత్ నాయక్, బాపట్ల పట్టణ మరియు గ్రామీణ ఇన్స్పెక్టర్ లు, విద్యుత్ శాఖ అధికారులు మరియు %=ఒదీ% అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో స్పందన అర్జీలను వెంటనే పరిష్కరించాలి: కలెక్టర్ విజయకృష్ణ



బాపట్ల జిల్లా ప్రజాపాలన ప్రతినిధి :, జిల్లాలో స్పందన ఆర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో స్పందన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యల పై వచ్చిన ఆర్జీలను సానుకూలంగా పరిష్కరించాలన్నారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన ఆర్జీలు తిరిగిమరలా రాకుండా పరిష్కరించాలన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, జిల్లా రెవెన్యూ అధికారి పి.రోజా,సి.పి.ఓ భరత్ కుమార్, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యసాయి ,డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ శంకర్ నాయక్,డి.ఎం.హ్.ఓ డ్రా.యాస్మిన్, ఆర్.టి.ఓ చంద్రశేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖపి.డి ప్రసాద్,జిల్లా పంచాయతీ అధికారి రమేష్,డి.ఎస్.ఓ వీలీమ్స్, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల మెచ్చేలా గృహ నిర్మాణాలు



భీమవరం, ఆగష్టు 1 (ప్రజాపాలన ప్రతినిధి) :లబ్ధిదారులు మెచ్చేలా పేదల ఇళ్ల నిర్మాణాలు జరగాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. సోమవారం ఉండి మండలం వాండ్రం గ్రామంలోని పేదల ఇళ్ల నిర్మాణాల ప్రగతిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పేదల ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం చేకూరుస్తున్న లబ్ధిని లబ్ధిదారులకు అర్థమయ్యేలా వివరించి ఇళ్ల నిర్మాణాలకు ముందుకు వచ్చేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం సమకూరుస్తున్న రు.1.80 లక్షలకు అదనంగా ఎస్.హెచ్.జి గ్రూపులకు బ్యాంకురుణం కింద 35 వేల రూపాయలను మంజూరు చేయడం జరుగుచున్నదని తెలిపారు. ఆప్షన్-3 ప్రకారం ఇంటి నిర్మాణానికి మేస్త్రిని కూడా ఏర్పాటుచేయడం జరుగుతుందని దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి ఇళ్ల నిర్మాణాలకు ప్రోత్సహించాలన్నారు. వాండ్రం గ్రామంలో 59 ప్లాట్లు కేటాయించగా వాటిలో సోమవారం 22 ప్లాట్లలో ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించడం జరిగిందని ఇందుకు అవసరమైన స్టీలు, సిమెంటు, ఇసుక సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మండల ప్రత్యేక అధికారులు అన్ని మండలాల్లో ఈ వారంలో 30 ఇళ్లు గ్రౌండింగ్ లక్ష్యంగా లబ్ధిదారులను ప్రోత్సహించి ఇళ్ల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు స్థానిక లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ సమావేశమై గృహ నిర్మాణాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టరు రామరాజు, ఇ ఇ బి. వెంకటరమణ, డిఇఇ పి శివరామరాజు, తహశీల్దారు యం. రవీంద్ర కుమార్, యంపిడివో ఏ వి అప్పారావు, గ్రామ సర్పంచ్ దాసరి.వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ గ్రామకమిటీల నియామకం



నరసాపురం, ఆగస్టు 1 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం మండలం సీతారామపురం నార్త్ మరియు సౌత్ పంచాయితీల జనసేన పార్టీ గ్రామస్థాయి కమిటీల నియామకాన్ని సోమవారం జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సీతారామపురం సౌత్ గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడిగా ఇంటి మురళి, ఉపాధ్యక్షులుగా పెనుగొండ శ్రీనివాసు, మేడిది నారాయణమూర్తి, గ్రామ యువత అధ్యక్షుడిగా వాస్కూరి బద్రి, సీతారామపురం నార్త్ అధ్యక్షుడిగా గంగిపాముల వెంకటరత్నం నాయుడు, ఉపాధ్యక్షులుగా దొంగ మూర్తి, పులపర్తి సురేష్, చినిమిల్లి గోపీ, యువత అధ్యక్షుడిగా అడబాల మణిలను నూతన కార్యవర్గంగా గ్రామ జనసేన నాయకులు ఎంపిక చేశారు. అనంతరం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ నూతన గ్రామ కమిటీల సభ్యులు పార్టీ విధివిధానాలను, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి తద్వారా రానున్న ఎన్నికలలో పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు ఆకన చంద్రశేఖర్, కోటిపల్లి వెంకటేశ్వరరావు, కొల్లాటి గోపీకృష్ణ, వాతాడి కనకరాజు, బందెల రవీంద్ర, వలవల నాని, గంటా కృష్ణ, జక్కం బాబ్జి, తోట నాని, దివి సత్యం, బందెల ఎలీషా, నిప్పులేటి తారకరామారావు, అందే దొరబాబు, బొమ్మిడి కృష్ణమూర్తి, గణేశ్న శ్రీరామ్, కొండవీటి పద్మరాజు, రావి దొరబాబు, అడబాల బాబు, మందపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపుకు ముఖ్యఅతిథిగా కుమార్ రాజా



పామర్రు, ప్రజాపాలన ప్రతినిధి ఆగస్టు 01: తోట్లవల్లూరు మండలం వల్లూరు పాలెం గ్రామంలో నిర్వహించిన మెడికల్ క్యాంపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా .వారితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు చెన్నుపాటి శ్రీధర్ సీనియర్ నాయకులు, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## వేకువ జామునే పింఛన్ల పంపిణీ తో మొదలైన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం



పామర్రు,ప్రజాపాలన ప్రతినిధి ఆగస్టు01: పమిడి ముక్కల మండలంలోని గురజాడ గ్రామంలో సూర్యోదయం ముందే పింఛన్లు పంపిణీ చేస్తూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో పాల్గొన్న పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులకైలే అనిల్ కుమార్ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు వివరించారు. గడప గడపకు వెళ్లిన సమయంలో ప్రతి ఇంటా జగన్మోహనరెడ్డి సంక్షేమ పథకాల లబ్ధితో వారి కుటుంబాలకు లభించిన ఆర్థిక భరోసా పట్ల లబ్ధిదారులంతా వైసీపీ ప్రభుత్వం పట్ల తమ సంపూర్ణ విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.టీడీపీని బ్రతికించటానికి ఎల్లో మీడియా ప్రయత్నం చేస్తున్నా ఆ పార్టీని రాష్ట్ర ప్రజలు మరిచిపోయారన్నారు..కార్యక్రమంలో పాల్గొన మండలంలోని వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నాయుడు ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు



భీమవరం, ఆగస్టు 1 (ప్రజాపాలన ప్రతినిధి) : ఆధ్యాత్మికపరురాలు, గుప్తదాత నాయుడు ఆదిలక్ష్మి 7 వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఆమె కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని వెంకట్రామ థియేటర్ ప్రాంగణంలో దివ్యాంగులకు అన్నదానం, వస్త్రదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు తోట భోగయ్య, కోడె యుగంధర్ మాట్లాడుతూ జీవించి ఉన్న తల్లిదండ్రులను కూడా చూడని ఈ తరుణంలో గతించిన వారి పేరిట సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ దివంగత నాయుడు ఆదిలక్ష్మి కుమారులు అయ్యప్ప, నాగేంద్రల సహకారంతో 25 మంది దివ్యా%శీ%గులకు నూతన వస్త్రాలు, మహిళలకు చీరలు, పండ్లు ,భోజనాలు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ నరహరిశెట్టి కృష్ణ, దాసిరెడ్డి వెంకటరమణ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరితో స్నేహ పూర్వకంగా వ్యవహరించి సానుభూతితో సేవలు అందించాలి

## పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఆగస్టు 1 (ప్రజా పాలన ప్రతినిధి): స్పందన కార్యక్రమానికి వచ్చే ప్రతి ఒక్కరితో స్నేహపూర్వకంగా వ్యవహరించి సానుభూతితో సేవలందించాలని పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ అన్నారు.పల్నాడు జిల్లా ప్రజల సమస్యలకు సంబంధించి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ . ఎస్పీ రవి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి ప్రజలు తమ సమస్యలు విన్నవించుకోన్నారు. సోమవారం ప్రజల నుండి 91 ఫిర్యాదులు అందగా, వాటికి సత్వరమే పరిష్కార మార్గం చూపించవలసినదిగా సంబంధిత సబ్ డివిజన్ డీఎస్పీ లను ఎస్పీ ఆదేశించినారు. సబ్ డివిజన్ల పరిధిలో సమస్యాత్మక గ్రామాలను గుర్తించి,ఆ గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలిసుకుని వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని డిఎస్పీ లకు సూచించారు. ప్రజలు పోలీస్ వారికి స్వేచ్ఛగా తమ సమస్యలను విన్నవించుకునే వాతావరణాన్ని కల్పించాలని,ప్రతి ఒక్కరితో స్నేహపూర్వకంగా వ్యవహరించి, సానుభూతితో వారికి సేవాలందించాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి ఒక్క పోలీస్ అధికారి మరియు సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించాలని,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై ఉక్కుపాదం మోపి,చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినారు. పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రతి గ్రామానికి ఒక కానిస్టేబుల్ ను కేటాయించి, క్షేత్రస్థాయిలో గ్రామంలో జరుగుతున్న వివిధ కార్యకలాపాల గురించి స్థానిక మహిళ పోలీస్ సహకారంతో సమాచారాన్ని సేకరించి,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. మోసాలు, బెదిరింపులు,దాడులకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని,భవిష్యత్తులో వారు మరలా అటువంటి కార్యకలాపాలకు పాల్పడకుండా తగిన రీతిలో కౌన్సెలింగ్ నిర్వహించాలని పోలీస్ అధికారులకు తెలిపారు. ఈ స్పందనా కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) జి. బిందు మాధవ్ ఐపీఎస్ ,దిశా డిఎస్పీ రవిచంద్ర గారు,సత్తెనపల్లి మరియు గురజాల డిఎస్పీలు విజయభాస్కర రెడ్డి, జయరాం ప్రసాద్ లు,నరసరావుపేట రూరల్ సీఐ భక్తవత్సల రెడ్డి ,ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాధాన్యత క్రమంలో సమస్యల పరిష్కారం



రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి: పల్లెల సమగ్ర అభివృద్ధి నిరంతర ప్రక్రియని, ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించి వనరులు, వసతుల కల్పనకు కృషి చేస్తామని రాష్ట్ర జలవనుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. సోమవారం రాజుపాలెం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో ప్రజల నుంచి సంతృప్తికరమైన స్పందన లభిస్తుందన్నారు. నిబంధనల ప్రకారమే పథకాలు పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు. కావాలనే వివాదాల సృష్టిస్తే సహించేది లేదని అంబటి హెచ్చరించారు. పార్టీలకతీతంగా ఈ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. సంస్కరణలతో సరికొత్త పాలనా ఒరవడిని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని పేర్కొన్నారు. పథకాల అమలులో లబ్ధిదారులకు ఏవైనా చిన్న చిన్న లోపాలు ఉంటే వాటిని సరిచేసి అర్హుల జాబితాలో ఉండేలా వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. అర్హులైన ఏ ఒక్కరికి పథకాలు అందించకుండా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.గడపగడప కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేశారు. వృద్ధులను వికలాంగులను పరామర్శించి పెన్షన్ ఎలా అందుతుందో అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు చమర్చిన కళ్ళతో ఈ ప్రభుత్వం చల్లగా ఉండాలని దీవిస్తుండటంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు. నూతనంగా మంజూరైన పెన్షన్లను పంపిణీ చేశారు. ప్రతి సచివాలయానికి రూ. 20 లక్షల నిధులు ప్రభుత్వం అందిస్తుందని వాటి ద్వారా సిసి రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణం, విద్యుత్ స్తంభాలు, ఇతర మౌలిక వసతులు కల్పనకు వినియోగిస్తామన్నారు. సమిష్టి కృషితో గ్రామాలు అభివృద్ధి చేసుకోవాలని నాయకులకు, అధికారులకు సూచించారు . ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించి తెలియజేసి ప్రభుత్వ కరపత్రాలు అందించారుకార్యక్రమంలో మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు, సర్పంచ్ పులిబండ్ల అశోక్, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి, జడ్పిటిసి సభ్యురాలు దొంతి రెడ్డి సునీత రెడ్డి, నాయకులు బాసులింగారెడ్డి, మర్రి సుబ్బారెడ్డి, ఎంపీడీవో తలుపుల శ్రీనివాసరావు, తహశీల్దారు శివారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఇతర గ్రామాల , సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పార్టీని మరింత బలోపేతం చేయాలి: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, ఆగస్టు 1 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలో పార్టీని మరింత బలోపేతం చేసేదిశగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో పట్టణ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వార్డులకు నూతన కమిటీలను నియమిస్తున్నామని ఈ ప్రక్రియ నాలుగైదు రోజుల్లో పూర్తవుతుందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని ఇవ్వని హామీలను సైతం ప్రజల సంక్షేమానికి అందిస్తున్న ఘనత దేశంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందని అన్నారు. పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని మొత్తం 39 వార్డులలో కూడా అభివృద్ధి పనులు జరిగాయని ప్రజల కోరికమేరకు వార్డులలో సీసీ రోడ్లు, డ్రై న్లను నిర్మించడం జరిగిందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టణంలో ఇళ్ల స్థలాలను పంపిణీ చేయడంతో పాటు ఇంటి నిర్మాణానికి సంబంధించి ప్రతి ఒక్క లబ్ధిదారునికి రూ. లక్ష 80 వేల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు .నవరత్న పథకాలలో భాగంగా లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని అన్నారు. ఇంటి స్థలానికి దరఖాస్తు చేసుకుంటే 90 రోజుల్లోపు ఇంటి స్థలాలను అందిస్తున్నామని, పెన్షన్ విషయంలో దరఖాస్తు చేసుకున్న నిర్ణీత రోజుల్లోనే దరఖాస్తు పరిశీలించి అర్హులైన వారికి పెన్షన్ అందిస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వపరంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఈ నేపథ్యంలో పార్టీ శ్రేణులు వార్డుల్లో పర్యటించి అర్హులకు అందుతున్న సంక్షేమ పథకాలను పరిశీలించాలని ఇంకా ఎవరైనా అర్హులుంటే వారి వివరాలను వలంటీర్ల దృష్టికి తీసుకెళ్లి వారిచేత దరఖాస్తులు పెట్టించుకునే విధంగా కృషి చేయాలని సూచించారు. పట్టణ అభివృద్ధి విషయంలో ఇతర రాజకీయ పార్టీలు మాట్లాడడానికి ఎటువంటి అవకాశం లేదని స్పష్టం చేశారు. గత ఐదు సంవత్సరాలలో చంద్రబాబు పాలన, ఈ మూడు సంవత్సరాలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనాతీరును ప్రజలు గమనిస్తున్నారనే విషయాన్ని ప్రతిపక్షాలు తెలుసుకోవాల్సి ఉందని అన్నారు. అభివృద్ధి అంటే వైసీపీ, వైసిపి అంటే అభివృద్ధి అని గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. తాను మొదటిసారి ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో తాడేరు రోడ్డులో 7 వందల వ్యక్తిగత గృహాలను నిర్మించడంతోపాటు 82 ఏకరాల భూమిని ఆనాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సహకారంతో సేకరించడం జరిగిందని అన్నారు. ఈ నెల ఐదవ తేదీ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం రోజున టిడ్కో గ్రహాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వంలో ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా అవి శాశ్వతంగా ఉండే విధంగానే చేస్తున్నామని అన్నారు. మొదటి విడత సుమారుగా 2 వేల మందికి గృహాలను అప్పగిస్తామని, మిగిలిన గృహాలను ఎప్పటికప్పుడు రిజిస్ట్రేషన్ జరిగిన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందించడం జరుగుతుందని ఈ ఏడాది డిసెంబర్ చివరనాటికి మొత్తం గృహాలను లబ్ధిదారులకి అందిస్తామన్నారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రతిపక్షాలు దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, బీసీ సంఘ జిల్లా అధ్యక్షులు కోడే యుగంధర్, పేరిచర్ల సత్యనారాయణ రాజు, నల్లం రాంబాబు, మానేపల్లి నాగన్న బాబు, మాదిరెడ్డి శ్రీనివాస్, కందిగట్ల ఎడ్వర్డ్, గంటా సుందర్ కుమార్, కొల్లి ప్రసాద్, ముద్దల కరుణకుమార్, గాదిరాజు సుబ్రహ్మణ్యంరాజు, బొర్రా వాసు, ముత్యాల బుజ్జి, బొక్కా గోపి తదితరులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన పామర్రు శాసనసభ్యులను కైలే అనిల్ కుమార్



పామర్రు,ప్రజాపాలన ప్రతినిధి ఆగస్టు01: పెదపారుపుడి మండలంలోని యలమర్రు గ్రామంలో తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిలిగడ్డ రక్షణ నిధి సోదరుని అత్త కొడాలి లారెన్ మాతృమూర్తి కస్తూరిబాయ్ అనారోగ్యంతో స్వర్గస్తులైనారు, వారి భౌతిక గాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులుకైలే అనిల్ కుమార్, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తోట్లవల్లూరు మండలంలో జరిగిన మర్డర్ కేస్ నిందితులు అరెస్ట్



పామర్రు, తోట్లవల్లూరు, ప్రజాపాలన ప్రతినిధి ఆగస్టు 01: తోట్లవల్లూరు మండలం భద్రిరాజుపాలెంలో మరణించిన గాడి కొయ్య శ్రీ నివాస్ రెడ్డి మరియు ప్రథమ ముద్దాయి అయిన ఆళ్ల శ్రీకాంత్ రెడ్డి బాల్య స్నేహితులు వాళ్ళిద్దరూ ఒకరి ఇంటికి ఒకరు వచ్చి యోగ క్షేమాలు తెలుసుకునే అంత స్నేహం లాక్ డౌన్ కారణంగా శ్రీనివాస్ రెడ్డి ఇంటి దగ్గర ఉండి వర్క్ ఫ్రొం హెూమ్ చేసుకునే క్రమంలో శ్రీకాంత్ రెడ్డి సెల్ ఫోన్ ఫార్మేట్ చేయమని శ్రీనివాస్ రెడ్డికి ఇవ్వగా ఆ సెల్ ఫోన్ లో ఉన్న ఫోటోలు వీడియోలు శ్రీనివాస్ రెడ్డి తన సెల్ ఫోన్ లోకి మార్చుకొని అందులో ఉన్న శ్రీకాంత్ రెడ్డి మరియు మిధున జ్యోతి లా యొక్క న్యూడ్ ఫోటో లు చూసి మిధున జ్యోతిని మీ ఇద్దరి ఫోటోలు నా దగ్గర ఉన్నాయి అని వాటిని యూట్యూబ్ మరియు ఫేస్ బుక్ లో పెట్టేస్తాను అని ఆమెను లోబరుచుకున్నట్లు ఆ విషయం మిధున జ్యోతి శ్రీకాంత్ రెడ్డి కి తెలియపరిచిందిఈ విషయం తేలుసుకునే శ్రీకాంత్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఇంటికి యకమూరు వెళ్లి వల్ల తల్లిదండ్రులకు భార్యకు తెలియపరిచిన ఎలాంటి మార్పు రాలేదు మరియు శ్రీనివాస్ రెడ్డి ఇదే విషయం శ్రీకాంత్ రెడ్డి భార్యకు చెప్పి ఆమెతో కూడా అసభ్యకరంగా మాట్లాడి ఆమెను లో లోబారుచుకున్నట్లుగా శ్రీకాంత్ రెడ్డి భార్య సెల్ ఫోన్లో చూసి శ్రీకాంత్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అడ్డు తొలగించుకోవాలని మిధున జ్యోతి సహాయంతో ఆ రోజు అనగా 25-07-2022 రాత్రికి తన ఇంటికి రావాలని ఫోన్ చేయించి ముందుగా అనుకున్న పథకం ప్రకారం శ్రీనివాస్ రెడ్డి ఇంటికి రాగానే శ్రీకాంత్ రెడ్డి పెనకత్తితో మిధున జ్యోతి ఇంటికి వెళ్లగా శ్రీనివాస్ రెడ్డి ఉండడంతో ఆ ఇంటికి అన్ని బయట పక్క గడియలు పెట్టి మిధున జ్యోతి మరియు శ్రీనివాస్ రెడ్డి ఉన్న గది తలుపు కొట్టగా మిధున జ్యోతి బయటికి రాగానే శ్రీ నివాస్ రెడ్డి ని బయటకి లాగి కత్తితో నరకగా కత్తిపీడి విరిగిపోవడంతో పక్కనే ఉన్న పులుగు తో తలపై పొడిచి చంపి అక్కడ నుండి ఇరువురు టీవీఎస్ ఎక్సెల్ మోటర్ పై పారిపోయారు అని తేలిపారు .ఈ కేసులో దర్యాప్త ప్రారంభించిన పై అధికారులు ముద్దాయిలను గుర్తించి ఈరోజు ఉదయం అదుపులోకి తీసుకున్నారు.

## రాష్టంలో ఆహార భద్రత చట్టాన్ని నిర్వీర్యం చేస్తూన్న జగన్ రెడ్డి



పామర్రు, ప్రజాపాలన ప్రతినిధి తోట్లవల్లూరు ఆగస్టు 01 : తోట్లవల్లూరు మండలం తోట్లవల్లూరు గ్రామం లో రాష్ట్రంలో ఆహార భద్రత చట్టాన్ని నిర్వీర్యం చేస్తూనా జగన్ రెడ్డి చేస్తున్న చట్టవ్యతిరేకమైన పనులకు నిరసనగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పార్టీ పిలుపు మేరకు,పామర్రు ఇంచార్జి వర్ల కుమార్ రాజా గారి సూచనలతో తోట్లవల్లూరు మండలపార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం గారి ఆధ్వర్యంలో తోట్లవల్లూరు తహసీల్దార్ వారికి వినతిపత్రాన్ని ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ అప్పారావు, వల్లూరు రాంబాబు, బొడ్డపాడు సర్పంచ్ మూడే శివశంకర్, పాములలంక పాముల శ్రీనివాసరావు, నేక్కలపూడి మురళి, కొల్లి శ్రీనివాస్ రెడ్డి, పాముల ప్రకాష్ ,శివరామకృష్ణారెడ్డి ఈడే వాసు,బుడ్డ, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు....

# భారత ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన జాతీయ జెండా రూపకర్త



మచిలీపట్నం : 01 ఆగస్టు ప్రజాపాలన :నరిగ్గా 101 సంవత్సరాల 4 నెలల క్రితం.. 1921 మార్చి 31వ తేదీ. విజయవాడలోని నేటి బాపూ మ్యూజియం..నాడు విక్టోరియా జూబిలి మహల్. అందులోని సమావేశ మందిరంలో మహాత్మాగాంధీ అధ్యక్షతన కాంగ్రెస్ కమిటీసమావేశాలు జరిగాయి. అప్పటికే గాంధీ, పింగళి వెంకయ్య జాతీయ పతాకం రూపకల్పనపై పలుమార్లు మాట్లాడారు. ఈసమావేశంలోనే వెంకయ్యకు జాతీయ పతాక రూపకల్పన బాధ్యతలు అప్పగించారు. ఆయన మూడు గంటల వ్యవధిలోనేతన సహ అధ్యాపకుడు అయిన ఈరంకి వెంకటశాస్త్రి సహకారంతో జెండా నమూనా తయారుచేసి గాంధీకి అప్పగించారు.ఎరుపు, ఆకుపచ్చ రంగులతో పాటు చరఖా రాట్నం చిహ్నం అందులో ఉంది. ఆ తర్వాత జరిగిన మరో సమావేశంలోగాంధీ పలు సూచనలు చేశారు.

జెండాలో మార్పులు

ఇలా ఎరుపు, ఆకుపచ్చ, తెలుపు రంగుల మధ్యలో రాట్నం గుర్తుతో జాతీయ పతాకం తయారు చేశారు. 1931లోకరాచీలో జరిగిన కాంగ్రెస్ మహాసభల్లో సిక్కులు పతాకంలోని రంగుల గురించి సమస్య లేవనెత్తారు. ఈ నేపథ్యంలోనేనెహ్రూ, మౌలానా అబుల్ కలాం అజాద్, భోగరాజు పట్టాభి సీతారామయ్య, తారాసింగ్, దత్తాత్రేయ బాలకృష్ణతో కూడినకమిటీ సూచనల ప్రకారం.. కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులతో ఉన్న పతాకంపై రాట్నం ఉండేలా వెంకయ్యజెండాలో మార్పులు చేశారు. ఈ మార్పును కాంగ్రెస్ జాతీయ మహాసభ ఆమోదించింది.

పునాది పడింది విజయవాడలోనే..

జాతీయ పతాకానికి, పార్టీ జెండాకు మధ్య వ్యత్యాసం ఉండాలనే ఆలోచనతో.. 1947 జులై 22న ప్రకటించినప్రకారం జాతీయ పతాకంలో కాషాయం, తెలుపు, ముదురు ఆకుపచ్చ రంగుల పట్టీలతో.. మధ్యలో నీలిరంగులో అశోకునిధర్మచక్రం ఉండేలా నిర్ణయం తీసుకొని మార్పులుచేశారు. ఈ చారిత్రక ఘట్టాలకు పునాది పడిందిపింగళి వెంకయ్య.. 'భారత జాతీయ పతాక రూపశిల్పి...' అనేది తెలుగు వారే కాదు.. భారతీయులు చాలా మందిచెప్పే మాట. చిన్నప్పటినుంచి పాఠ్యపుస్తకాల్లో చదవుకున్న మాట. తెలుగు ఆంగ్ల పత్రికల రిపోర్ట్ తరచుగా అలాగేప్రస్తావిస్తూ ఉంటారు. కానీ.. అటు కాంగ్రెస్ పార్టీ, ఇటు ప్రభుత్వానికి చెందిన అధికారిక వెబ్సైట్లలో కనిపించే జాతీయపతాక చరిత్రలో ఎక్కడా పింగళి వెంకయ్య పేరు ప్రస్తావన లేదు.ప్రభుత్వ వెబ్సైట్లో మాత్రం.. 1921లో బెజవాడలో జరిగిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సదస్సులో 'ఒక ఆంధ్రాయువకుడు' ఒక జెండాను తయారు చేసి గాంధీకి చూపించారు అని ప్రస్తావించారు. అయితే.. 2009లో భారత ప్రభుత్వంపింగళి వెంకయ్య స్మారక పోస్టల్ స్టాంపు విడుదల చేసింది.పింగళి వెంకయ్యకు భారతరత్న ప్రదానం చేయాలని 2011లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిఫారసుచేసింది. అదేమీ కార్యరూపం దాల్చలేదు నిజానికి.. భారత జాతీయ పతాకం రూపకల్పనలో చాలా చరిత్ర ఉంది.స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా ఈ పతాకం పురుడుపోసుకుంది. ఇప్పుడున్న రూపానికి రాకముందు అనేక మార్పులకులోనయింది. అందులో పింగళి వెంకయ్య రూపొందించిన త్రివర్ణ పతాకం ప్రధానమైనదని.. ఇప్పటి జాతీయ పతాకానికి అదేమాతృక అని.. చరిత్ర పుస్తకాల్లో చెప్తారు. పాఠ్యపుస్తకాల్లోనూ జాతీయ పతాక నిర్మాత పింగళి వెంకయ్య అనిబోధిస్తున్నారు.కానీ.. ఈ అంశంపై స్పష్టత లేదు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో అనేక రకాలుగా మారిన జెండాల్లో పింగళి రూపొందించినజెండా ప్రధానమైనదే అయినప్పటికీ.. ఇప్పటి జాతీయ పతాకం దానికి భిన్నమైనదని పలువురు వాదిస్తున్నారు.జాతీయ జెండాకు ఇప్పటి తుదిరూపం రావడంలో.. హైదరాబాద్కు చెందిన ఆడపడుచు సురయ్యా తయాబీప్రధాన పాత్ర పోషించారన్నది ఇందులో ఒకటి. నిజానికి.. ఆమె భర్త బద్రుద్దీన్ ఫయాజ్ తయాబ్జీ 1947లో ప్రధానమంత్రి కార్యాలయంలో ఐసీఎస్ అధికారిగా పనిచేస్తున్నారని.. 1931లో కాంగ్రెస్ ఆమోదించిన త్రివర్ణ పతాకం మధ్యలోని చరఖాస్థానంలో అశోక చక్రం ఉంచాలని ఆయన సూచించారని.. ట్రెవర్ రాయల్ తన పుస్తకం 'ద లాస్ట్ డేస్ ఆఫ్ ద రాజ్'పుస్తకంలో రాశారు.అశోక చక్రంతో కూడిన జాతీయ పతాకం నమూనాను ఆయన భార్య సురయ్యా తయాబీ తయారు చేయగా..1947 ఆగస్టు 15న తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ ఆ జెండాను తన కారు మీద ఉపయోగించారని పేర్కొన్నారు.

## వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై టిడిపి నాయకులు నిరసన



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఆగస్టు 01: గుడివాడ తాసిల్దార్ కార్యాలయం ముందు టిడిపి నాయకులు నిరసన ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలో అడ్డగోలు రేషన్ కార్డుల తొలగింపును పార్టీ నాయకులు ఖండించారు.నిబంధన పేరుతో రాష్ట్రంలోని లక్షలాది రేషన్ కార్డులు తొలగించడాన్ని ఖండించిన టిడిపి నాయకులు,డౌన్ డౌన్ సీఎం అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. రాష్ట్రంలో తొలగించిన రేషన్ కార్డులను తిరిగి పునరుద్ధించాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు కార్యాలయ అధికారులకు వినతి పత్రం అందజేశారు. తమది ప్రజా ప్రభుత్వమని ప్రచారం చేసుకుంటున్నా వైసిపి, వాస్తవానికి అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ అడ్డగోలు నిబంధనల పేరుతో 18.72 లక్షల రేషన్ కార్డులను తొలగించడం దుర్మార్గమని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఖండించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, వాణిజ్య విభాగ రాష్ట్ర కార్యదర్శి గోకవరపు సునీల్, టిడిపి నాయకులు కంచర్ల సుధాకర్, రామిదేని వేణుబాబు, దేవరపల్లి కోటి, యార్లగడ్డ సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

## అంతరించిపోతున్న భాషల రక్షణ కోసం 2015-16, 2021-22 మధ్యలో రూ.48.9 కోట్లను కేంద్రం విడుదల చేసింది



పల్నాడు జిల్లా. నరసరావుపేట.ఆగస్టు 1.(ప్రజాపాలన ప్రతినిధి )- అధ్యయనం, డాక్యుమెంటేషన్ కోసం భారతదేశం నలుమూలల నుండి దాదాపు 117 అంతరించిపోతున్న భాషలను ఎంచుకోవడం జరిగిందని, 2015-16, 2021-22 మధ్య వాటి రక్షణ కోసం సుమారు రూ. 48.9 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి సుభాస్ సర్కార్ నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు అడిగిన ప్రశ్నకి లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. దేశంలో అంతరించిపోతున్న భాషలు, వాటిని సంరక్షించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలపై ఎంపీ ప్రశ్నించారు. - మైసూర్లోని సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్ (%జ××ూ%).. 10,000 కంటే తక్కువ మంది మాట్లాడే భారతదేశంలోని అన్ని భాషలను సంరక్షిస్తుందని, డాక్యుమెంట్ చేస్తుందని, దీని కోసం కేంద్ర ప్రభుత్వం ఎస్పీపీఈఎల్ (స్కీమ్ ఫర్ ప్రొటెక్షన్ అండ్ ప్రిజర్వేషన్ ఆఫ్ ఎండేంజర్డ్) పథకాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్కు సంబంధించి మైసూరులోని సీఐఐఎల్ ద్వారా తోటి, గోరు భాషలను ఎస్పీపీఈఎల్ పరిధిలోకి తీసుకువచ్చినట్లు మంత్రి తెలిపారు. - ఎస్పీపీఈఎల్ అందించిన మెటీరియల్ దాని వెబ్సైట్లో అందుబాటులో ఉన్నప్పటికీ, భారతదేశంలో అంతరించిపోతున్న భాషల సంఖ్యపై కేంద్రీకృత డేటా లేదని ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు.

## గుడివాడ నియోజకవర్గంలో వాడవాడల, గ్రామ గ్రామాన వైయస్సార్ పెన్షన్ కానుక పంపిణీ సందడి



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఆగస్టు 01: నూతన పెన్షన్ లబ్ధిదారులకు వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు పెన్షన్ నగదు అందజేశారు. గుడివాడ నియోజకవర్గంలో నూతన లబ్ధిదారులకు వైఎస్ఆర్ పెన్షన్ కానుక నగదు పంపిణీ కార్యక్రమం గ్రామ గ్రామాన పండుగ వాతావరణంలో జరిగింది.మండల కేంద్రమైన, గుడ్లవల్లేరు, కురాడ గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో మండల వైసిపి ఇన్చార్జి పాలేటి చంటి, కన్వీనర్ సాయన రవి, పార్టీ నాయకులు శ్రీనివాస్ ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి లబ్ధిదారులకు పెన్షన్ నగదు పంపిణీ చేశారు. కులం ,మత, పార్టీలనే భేదం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహోన్నత నాయకుడు అని పాలేటి చంటి కొనియాడారు......గుడివాడ పట్టణం 11వ వార్డు సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో నూతన పెన్షన్ లబ్ధిదారులకు వార్డ్ ఇంచార్జ్ అలీ బేగ్ వైఎస్ఆర్సిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, పార్టీ నాయకులు షేక్ మౌలాలి, ఏడిద నాగేశ్వరరావు, రహమతుల్లా షరీఫ్, పెన్షన్ నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో రాజమండ్రిలో చికిత్స చేయించుకుంటున్న 11వ వార్డుకు చెందిన వృద్ధురాలికి రాజమండ్రి వెళ్లి పెన్షన్ నగదు పంపిణీ చేసిన వాలంటరీ శివ రాణి ను పార్టీ నాయకులు సత్కరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ సేవలు ప్రజలకు అందించడంలో వాలంటీరిలు చేస్తున్న కృషి అభినందనీయమని అలీ బేగ్ అన్నారు....16, 17 వార్డుల సచివాలయల్లో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మహిళా విభాగం అధ్యక్షురాలు మాదాసు వెంకటలక్ష్మి, వైయస్సార్ ట్రేడ్ యూనియన్ నాయకులు దారం ఏడుకొండలు, సర్దార్ బేగ్ నూతన లబ్ధిదారులకు పెన్షన్ నగదు పంపిణీ చేశారు....35 వ వార్డు సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎంవి నారాయణ రెడ్డి, పార్టీ నాయకులు చిన నారాయణరెడ్డి, లబ్ధిదారులకు పెన్షన్ నగదు పంపిణీ చేసి, పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కృషిని అభినందించారు.

## కాల్వ రవి చేయబోతున్న ఆమరణ నిరాహార దీక్షకు మాల మహానాడు సంపూర్ణ మద్దతు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగష్టు 1. ( ప్రజాపాలన ప్రతినిధి ) : భారత కరెన్సీ నోటు పై నవ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బొమ్మను ముద్రించాలని కోరుతూ ఆగస్టు 30 మంగళవారం ఆంధ్ర ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కాల్వ రవి చేయబోయే ఆమరణ నిరాహార దీక్షకు మాల మహానాడు తరపున అన్నవరపు కిషోర్ అను నేను పూర్ణ మద్దతు తెలియజేస్తున్నానుఅని అన్నారు. సోమవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో కిషోర్ మాట్లాడుతూ స్వాతంత్ర భారతదేశానికి ఒక దశ దిశ నిర్దేశించిన ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బొమ్మను కరెన్సీ నోటు పై ముద్రించాలని ఏకైక లక్ష్యంతో ఎన్నో వ్యాయప్రాయశాలు కూర్చి మొదటి నుంచి ఎన్నో పోరాటాలు చేస్తున్న కాల్వ రవికి మాల మహానాడు తరపున అభినందనలు తెలియజేస్తూ తన లక్ష్యం నెరవేరేవరకు కాల్వ రవి తో కలిసి పోరాటం చేస్తామని పత్రిక ముఖంగా తెలియజేస్తున్నాము.కావున ప్రతి మాల సోదరులతో పాటు మాల విద్య, ఉద్యోగ ,మహిళా, యువజన, సంఘ, నాయకులతో పాటు, కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు, అంబేద్కర్ వారసులు ఆగస్టు 30వ తారీఖున కాల్వ రవి చేయబోయే ఆమరణ నిరాహార దీక్ష లో పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరుచున్నాము. మాల మహానాడు తో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాలు, ఈ నిరాహార దీక్షకు తమ పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు.

## పెదపట్నం గ్రామపంచాయతీలో అజాదీ కా అమృత్ మహోత్సవ ర్యాలీ



మచిలీపట్నం టౌన్ : 01 ఆగస్టు ప్రజాపాలన: ప్రధానమంత్రి వర్యులు నరేంద్ర మోడీ పిలుపుమేరకు రాష్ట్ర మంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ మంత్రి పేర్ని నాని ఆదేశాల మేరకు పెదపట్నం గ్రామపంచాయతీలో సర్పంచ్ గడిదేసి అనూష రాజ్ సమక్షంలో మనకు స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు సందర్భంగా ఆజాద్ కా అమృత మహోత్సవ ర్యాలీ చేయడం జరిగింది ఈ ర్యాలీలో గౌరవ సర్పంచ్ సలహాదారుడు గడిదేశి రాజు మాట్లాడుతూప్రతి ఇంటా జాతీయ జెండా ఆగస్టు 13. 14.15 వరకూ ప్రతి ఇంటా జాతీయ పతాకం రెపరెపలు అడిలా ఉండేలా ప్రతి ఒక్కరూ ప్రతి ఇంట ఉంచాలని ర్యాలీ లో చెప్పినారు అంతేకాకుండా ఆగస్టు 15 న గ్రామంలో 75 సంవత్సరాలు నిండిన వ్యక్తులకు సన్మాన కార్యక్రమం చేయడం జరుగుతుందని చెప్పారు మరియు స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించాలన్నారు ఆగస్టు 1 నుంచి 15 వరకూ రోజు వారీ కార్యక్రమాలను అమలు చేసే విధంగా కార్యాచరణ ప్రణాళిక ప్రకారంగా ఉండాలని కోరినారుగతంలో ఫ్లాగ్ కోడ్లో ఉన్న నిబంధనలను సవరించి మూడు రోజుల పాటు ప్రతి ఇంటిపై జాతీయ పతాకం ఎగిరేందుకు అవకాశం కల్పించికుని జాతీయ జెండా వెగరవేయలని కొరినారు ఈ ర్యాలీ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్య నిర్వహణ అధికారి శ్రీహరి గడిదేశి రాజు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆధార్ నెంబరు ఓటరు కార్డుతో లింక్ చేసుకోవాలి




మచిలీపట్నం కలెక్టరేట్ : 01 ఆగస్టు ప్రజాపాలన: ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటరు కార్డును ఆధార్ నెంబరుకు లింక్ చేసుకోవాలని,అందుకు 6-బి ఫారమ్ సమర్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు.సోమవారం సాయంత్రం స్పందన సమావేశపు హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్వచ్ఛందసంస్థలు, సీఎస్ఓలతో ఓటర్ల జాబితా సవరణ అంశంపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుంచి డిసెంబర్ వరకు ఓటరు కార్డుతో ఆధార్ కార్డునులింక్ చేసే కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. అందుకు అధికారులు ఇంటింటికి వచ్చి 6-బి ఫారమ్ద్వారా మ్యానువల్గా లింక్ చేస్తారన్నారు. ఇదే విధానాన్ని %చీఌ్రా, ఎశీవతీ జూశీకోీఖ్రీ, ఎనాూ% యాప్లతోఆన్లైన్ ద్వారా ఓటర్లే సొంతగా లింక్ చేసుకోవచ్చన్నారు. ఆధార్ కార్డు లేనివారు జాతీయ ఉపాధి హామీకార్డు, ఫోటో కలిగిన బ్యాంక్ పాస్ బుక్, హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్కార్డు, ఆర్ జిఐవారి స్మార్ట్ కార్డు, ఇండియన్ పాస్పోర్ట్, ఫోటో కలిగిన పెన్షన్ కార్డు, ప్రభుత్వ ఉద్యోగులు గుర్తింపు కార్డు,ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఇచ్చే అధికారిక గుర్తింపు కార్డులు, కేంద్ర ప్రభుత్వం జారీచేసే యూనిక్ఐడెంటిటీ కార్డు వంటివి సమర్పించ వచ్చున్నారు.గతంలో జనవరి 5న సంత్సరానికి ఒకసారి మాత్రమే ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం నిర్వహించేవారమని, భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఇకపై జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1 మరియు అక్టోబర్1న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. కాబట్టి 17 సంవత్సరాలు నిండినవారంతా ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవచ్చని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలన్నారు. భారత ఎన్నికల కమీషన్ కొన్ని సవరణలు చేసిందని, ఫారమ్-8, 8-ఏ రెండింటినీ కలిపికొత్తగా ఫారమ్ 8 ను ఇచ్చారన్నారు. ఇందులో ఇంటి అడ్రస్సు మార్పు, ఓటరు కార్డు మార్పు, ఓటరుఅంగవైకల్యం ఓటరు జాబితాలో సవరణలు చేసుకోవచ్చన్నారు. ఈ మేరకు 8-ఏ, 001 ఫారమ్లను రద్దుచేసిందన్నారు. ఫారమ్ 7 లో మరణ ధృవీకరణ పత్రాన్ని జోడించిందన్నారు.జిల్లాలో 14,89,563 మంది ఓటర్లు ఉన్నారని, అందులో 7,27,595 మంది పురుషులు, 7,61,878మంది మహిళలు, ఇతరులు 90 మంది ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## గోపాలపురం స్కూల్ నాడు- నేడు పనులు పరిశీలించిన వైసిపి నాయకులు



గోకవరం ఆగస్టు 1 ప్రజాపాలన:గోకవరం మండలంలోని గోపాలపురం ఎంపీపీ స్కూల్ నందు జరుగుతున్న నాడు నేడు పనులు నాణ్యతను పరిశీలించిన వైసిపి మండల నాయకులు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థలుకు దీటుగా ఉండే విదంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాడు నేడు కార్యక్రమం ద్వారా అనేక నిధులు మంజూరు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కలిపిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసీ దాసరి శ్రీరంగ రమేష్,సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు వరసాల ప్రసాద్,మాజీ జెడ్పిటిసీ గుల్లా ఏడుకొండలు,స్కూల్ చైర్మన్ తుపాకుల వెంకటేశ్వరరావు,రేలంగి అప్పారావు,తుపాకుల ఆనందరావు,అడపా పండు,చింతల వీరబాబు,స్కూల్ ప్రధాన ఉపాద్యాయులు పి.టి.ఎస్.కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపురంలో హెల్త్ సెంటర్ కు శంకుస్థాపన చేసిన మండల వైసిపి నాయకులు



గోకవరం ఆగస్టు 1ప్రజాపాలన ప్రతినిది: గోకవరం మండలం ఇటికాయలపల్లి పంచాయతీ గోపాలపురం లో హెల్త్ సెంటర్ కు శంకుస్థాపన చేసిన మండల నాయకులు.నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పడి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రతి గ్రామంలో సచివాలయాలు,రైతు భరోసా కేంద్రలు,హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలనే ఉదేశ్యంతో అనేక నిధులు మంజూరు చేస్తున్నారు అన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పిటిసీ దాసరి శ్రీరంగ రమేష్, సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు,రాష్ట్ర ఎస్సి సెల్ నాయకులు వరసాల ప్రసాద్,మాజీ జెడ్పిటిసీ గుల్లా ఏడుకొండలు,తుపాకుల నాగేశ్వరరావు,రేలంగి అప్పారావు,గూడవల్లి జయరాజు,మట్ట మంగరాజు,తొట్ట బుజ్జి,తుపాకుల ఆనందరావు,అడపా పండు,బదిరెడ్డి రాంబాబు,ఏ ఎన్ ఎమ్ రాణి,గ్రామ పోలీసు రాధ,కుమారి తదితరులు పాల్గొన్నారు.




# జక్కన్న అంటే ఏంటో బాక్సాఫీస్ కు చూపించిన ఫస్ట్ సినిమా..!



భారతదేశం గర్వించదగ్గ దర్శకులలో ఎస్ఎస్ రాజమౌళి ఒకరు. తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పాడు. వెండితెరపై విజువల్ వండర్స్ క్రియేట్ చేస్తూ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచుతూ దర్శకధీరుడు అనిపించుకున్నారు. అయితే జక్కన్న క్రియేటివిటీ ఏంటో జాతీయ స్థాయిలో తెలియజెప్పిన తొలి సినిమా "మగధీర" అని చెప్పాలి. 'స్టూడెంట్ నెం. 1' చిత్రంతో దర్శకుడిగా సినీ రంగ ప్రవేశం చేసిన రాజమౌళి.. 'సింహాద్రి' 'సై' 'ఛత్రపతి' 'విక్రమార్కుడు' 'యమదొంగ' వంటి వరుస విజయాలను తన ఖాతాలో వేసుకున్నారు. ఇదే క్రమంలో ఒక దృశ్యకావ్యంగా మలిచిన 'మగధీర' సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది. ఎన్నో సరికొత్త రికార్డులను నమోదు చేసిన ఈ సినిమా వచ్చి 13 ఏళ్లు పూర్తయింది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్ హీరోగా ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో సోషియో ఫాంటసీ యాక్షన్ ఫిలింగా 'మగధీర' రూపొందింది. గీతా ఆర్ట్స్ బ్యానర్ లో అల్లు అరవింద్ నిర్మించిన ఈ చిత్రం.. 2009 జూలై 31న థియేటర్లలో విడుదలైంది. తొలి రోజు నుంచే బాక్సాఫీస్ దగ్గర వీరవిహారం చేస్తూ ఎన్నో టాలీవుడ్ రికార్డులను బద్దలు కొట్టింది. రాజమౌళి క్రియేటివిటీకి ప్రధాన పాత్రల నటనకు ఆడియన్స్ బ్రహ్మరథం పట్టారు. దీంతో 'మగధీర' రూ. 75 కోట్ల షేర్ అందుకొని అప్పటికి తెలుగు చిత్ర పరిశ్రమలో అత్యధిక గ్రాస్ రాబట్టిన మూవీగా రికార్డులకెక్కింది. అలానే అత్యధిక సెంటర్లలో 50 రోజులు మరియు 100 రోజులు ఆడిన రికార్డ్ కూడా ఈ సినిమా ఖాతాలోనే ఉంది. ఈ సినిమా కొన్ని థియేటర్లలో 1000 రోజులకు పైగా ప్రదర్శించడం విశేషం. 'మగధీర' సినిమా బెస్ట్ కొరియోగ్రఫీ మరియు బెస్ట్ స్పెషల్ ఎఫెక్ట్స్ క్యాటగిరీలో రెండు నేషనల్ అవార్డ్స్ అందుకుంది. మెగాస్టార్ చిరంజీవి వారసుడిగా 'చిరుత' చిత్రంతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన రామ్ చరణ్.. రెండో సినిమా 'మగధీర' తోనే టాప్ లీగ్ లోకి చేరాడు. ఇందులో హీరోయిన్ గా నటించిన కాజల్ అగర్వాల్ ఒక్క దెబ్బతో స్టార్ స్టేటస్ అందుకుంది. కీలక పాత్రలు పోషించిన శ్రీహరి – దేవ్ గిల్ లకు మంచి పేరొచ్చింది. మగధీరకు కేవీ విజయేంద్ర ప్రసాద్ కథ అందించాగం.. బీవీఎస్ఎన్ ప్రసాద్ సహ నిర్మాతగా వ్యవహరించారు. ఎంఎం కీరవాణి సంగీతం సమకూర్చగా.. కెకె సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ అందించారు. కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్ గా.. ఆర్ రవీందర్ ఆర్ట్ డైరెక్టర్ గా వర్క్ చేశారు. ఇకపోతే 'మగధీర' సినిమా కోసం 'బంగారు కోడిపెట్ట' పాటను రీమిక్స్ చేయగా.. ఇందులో చరణ్ తో పాటుగా చిరు కనిపించి అభిమానులను ఉత్సాహపరిచాడు. 'ఒక్కొక్కరిని కాదు షేర్ ఖాన్.. వంద మందిని ఒకేసారి రమ్మను' అని చరణ్ చెప్రీ పలికిన డైలాగ్ అప్పట్లో ఇండస్ట్రీని ఒక ఊపు ఊపేసింది. తెలుగు ప్రేక్షకుల హృదయాలను ఉర్రూతలూగించిన 'మగధీర' సినిమాకి 13 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా మెగా ఫ్యాన్స్ సోషల్ మీడియాలో 13 YrsOfHistoric Magadheera అనే హ్యాష్ ట్యాగ్ తో ట్రెండ్ చేశారు. గీతా ఆర్ట్స్ సంస్థ ట్వీట్ చేస్తూ 'తెలుగు ఫిలిం ఇండస్ట్రీ గేమ్ ఛేంజర్ కి 13 ఏళ్ళు – దక్షిణ భారతదేశంలోని అతిపెద్ద బ్లాక్ బస్టర్.. బాక్స్-ఆఫీస్ వద్ద విధ్వంసం సృష్టించింది' అని పేర్కొన్నారు.

# హాలిడేలో సతీమణితో ఎన్టీఆర్ సరదా కబుర్లు..!

యంగ్ టైగర్ ఎన్టీఆర్ సోషల్ మీడియా మాధ్యమాలలో ఖాతాలు ఉన్నప్పటికీ.. యాక్టీవ్ గా ఉండరనే సంగతి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అప్పుడప్పుడు సినిమాలకు సంబంధించిన విషయాలు షేర్ చేస్తుంటారు కానీ.. ఫ్యామిలీ గురించి పెద్దగా పోస్టులు పెట్టరు. తన వ్యక్తిగత విషయాల్లో గోప్యత పాటిస్తుంటారు. తారక్ ఫీడ్ చూస్తే ఈ విషయం అర్థం అవుతుంది. ంరోవైపు ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీ ప్రణతి కూడా చాలా ప్రైవేట్ పర్సన్. తారక్ సోషల్ మీడియాకు దూరంగా ఉన్నట్లే.. ఆమె కూడా పర్సనల్ విషయాలను పెద్దగా షేర్ చేసుకోదు. మిగతా హీరోల భార్యల మాదిరిగా భర్త గురించి ఎలాంటి విషయాలను ఇన్స్టాగ్రామ్ లేదా మరేదైనా మాధ్యమంలో షేర్ చేసుకోదు. అయితే చాలా రోజుల తర్వాత ఎన్టీఆర్ – ప్రణతి జంట సోషల్ మీడియాలో ఓ అందమైన ఫోటోతో దర్శనమిచ్చారు. ఆర్ఆర్ఆర్ తర్వాత ఇంకా తదుపరి సినిమాని సెట్స్ మీదకు తీసుకెళ్లని తారక్.. ప్రస్తుతం తన ఫ్యామిలీతో కలిసి హాలీడేని ఎంజాయ్



చేస్తున్నారు. ఇందులో భాగంగా తన భార్యతో కలిసి ఉన్న ఓ క్యాండీడ్ ఫోటోని ఎన్టీఆర్ ఇన్స్టాగ్రామ్ లో అభిమానులతో పంచుకున్నారు. ఇందులో తారక్ – లక్ష్మీ ప్రణతి ఒక టేబుల్ పై ఎదురెదురుగా కూర్చొని కాఫీ తాగుతూ మాట్లాడు కుంటున్నారు. ఈ సందర్భంలో ఇద్దరూ నవ్వుతూ ఎంతో సంతోషంగా కనిపిస్తున్నారు. 'ఇలాంటి క్షణాలు..' అంటూ యంగ్ టైగర్ పోస్ట్ చేసిన ఈ పిక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. చాలా రోజుల తర్వాత స్టార్ హీరో పంచుకున్న ఫోటో కావడం.. భార్యాభర్తలు ఒకే ఫ్రేమ్ లో ఉన్న పిక్ కావడంతో ఫ్యాన్స్ లైక్స్ కొడుతూ ఖుషీ అవుతున్నారు. నిజానికి ఎన్టీఆర్ సినిమా షూటింగ్ లతో ఎంత బిజీగా ఉన్నా తన కుటుంబానికి తగినంత సమయాన్ని కేటాయిస్తూ ఉంటారు. తన ఇద్దరు కుమారులు అభయ్ రామ్ – భరత్ రామ్ లతో కలిసి సరద సమయాన్ని గడుపుతుంటారు. ఖాళీ టైం దొరికితే చాలు ఫ్యామిలీతో హాలీడేకి వెళ్తూ వారికి ఎలాంటి లోటు లేకుండా చూసుకుంటారు. ఇకపోతే ఎన్టీఆర్ – లక్ష్మీ ప్రణతిలది పెద్దలు కుదిర్చిన వివాహం. 2011 మే 5న వివాహబంధంతో ఒకటయ్యారు. వీరి అన్యన్యమైన దాంపత్యానికి ప్రతిరూపంగా ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇటీవలే తారక్–ప్రణతి తమ 11వ వెడ్డింగ్ యానివర్సరీని డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దంపతులతో కలిసి జరుపుకున్నారు. దీనికి సంబంధించిన ఫోటోలను ఎన్టీఆర్ ఇన్స్టాగ్రామ్ లో పంచుకున్నారు. ఆ తర్వాత మళ్ళీ ఇప్పుడే తన అర్ధాంగితో ఉన్న పిక్ ని సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే.. 'ఆర్.ఆర్.ఆర్' తో జాతీయ స్థాయిలో క్రేజ్ సంపాదించుకున్నారు ఎన్టీఆర్. కొమురం భీమ్ గా అతని నటనకు అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి ప్రశంసలు దక్కాయి. దీంతో నెక్స్ట్ ప్రాజెక్ట్ పై అందరి దృష్టి పడింది. తారక్ తన 30వ చిత్రాన్ని కొరటాల శివ దర్శకత్వంలో చేయనున్నారు. త్వరలోనే ఈ ప్రాజెక్ట్ సెట్స్ మీదకు వెళ్లనుంది. ఇదే క్రమంలో 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్ నీల్ తో ఎన్టీఆర్ 31 మూవీ చేయనున్నారు.

# అనుపమపై నిఖిల్ చురకలు.. ఇలాగైతే ఎలా అమ్మడు?

ఆకట్టుకునే అందం అంతకు మించిన టాలెంట్ ఉన్నా.. సక్సెస్ రేటు లేని హీరోయిన్ల లిస్ట్ లో అనుపమ పరమేశ్వరన్ ఒకరు. వరుస సినిమాలు చేస్తున్నా.. ఒక్కటీ హిట్ అవ్వడం లేదు. త్వరలోనే ఈ అమ్మడు కార్తికేయ 2తో ప్రేక్షకులను పలకరించబోతోంది. టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ డైరెక్టర్ చందు మొండేటి కాంబినేషన్ లో రూపుదిద్దుకున్న థ్రిల్లర్ మూవీ ఇది. 2014లో విడుదలైన బ్లాక్ బస్టర్ కార్తికేయకు సీక్వెల్ గా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఇందులో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తే.. అనుపమ్ ఖేర్ శ్రీనివాస రెడ్డి ఆదిత్యా మీనన్ తదితరులు కీలక పాత్రలను పోషించారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్లపై టి.జి. విశ్వప్రసాద్ అభిషేక్ అగర్వాల్ కలిసి నిర్మించిన ఈ చిత్రం జూలైలోనే రిలీజ్ కావాల్సి ఉంది. కానీ పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తోంది. అయితే ఎట్టకేలకు ఆగస్టు 12న అట్టహాసంగా ఈ మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు సిద్ధం అవుతున్నారు. భక్తి సైన్స్ నేపథ్యంలో సాగే ఈ సినిమాపై.. ఇప్పటికే బయటకు వచ్చిన పోస్టర్స్ సాంగ్స్ టీజర్ ట్రైలర్ మంచి అంచనాలను క్రియేట్ చేశాయి. ఆ అంచనాలను మరింత పెంచడం కోసం మేకర్స్ జోరుగా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హీరో నిఖిల్.. సినిమాకు సంబంధించి ఎన్నో ఇంట్రస్టింగ్ విషయాలను షేర్ చేసుకున్నాడు. అలాగే హీరోయిన్ అనుపమ ప్రమోషన్స్ కు రాదంటూ ఆమెపై నవ్వుతూనే చురకలు కూడా వేశాడు. ఉదయం ఐదు గంటలకే షూటింగ్ అన్నా వచ్చేస్తుంది.. చాలా ప్రొఫెషనల్గా ఎంతో ఫ్రెండ్లీగా ఉంటుంది. కానీ సినిమా ప్రమోషన్లంటే ఆమె నుంచి



స్పందన ఉండదు అంటూ నిఖిల్ కామెంట్స్ చేశాడు. దీంతో ఈయన కామెంట్స్ కాస్త నెట్టింట వైరల్ గా మారాయి. వాస్తవానికి అనుపమ మొదట్లో సినిమా ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గానే పాల్గొనేది. కానీ ఇప్పుడా చురుకుదనం కనిపించడం లేదు. ఇటీవల విడుదలైన నాని అంటే..సుందరానికీలో అనుపమ ఓ పాత్రను పోషించింది. కానీ విడుదల సమయంలో ఆమె కనీసం ఒక్క ఇంటర్వ్యూలో కూడా పాల్గొనలేదు.

# యంగ్ హీరో సినిమాలో ప్రముఖ దర్శకుడు..!

విభిన్న చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వస్తూ బ్యాక్ టు బ్యాక్ భారీ విజయాలను దక్కించుకుంటున్న యంగ్ అండ్ ట్యాలెంటెడ్ తమిళ్ హీరో శివ కార్తికేయన్ ప్రస్తుతం మావీరన్ అనే సినిమాలో నటిస్తున్నాడు. రెమో.. డాక్టర్.. డాన్ వంటి చిత్రాలతో తెలుగు లో కూడా పాపులారిటీని దక్కించుకున్న శివకార్తికేయన్ నటిస్తున్న ఈ భారీ బడ్జెట్ మావీరన్ ను కూడా ఇక్కడ విడుదల చేయబోతున్నారు. మావీరన్ గురించి తమిళ్ సినీ ఇండస్ట్రీలో ప్రస్తుతం ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఈ సినిమాలో కీలక పాత్ర కోసం విభిన్న చిత్రాల దర్శకుడిగా పేరు దక్కించుకున్న



మిస్కిన్ ను రంగంలోకి దించబోతున్నారట. ఆయన సినిమాలకు తమిళనాట మంచి డిమాండ్ ఉంది. అన్ని విధాలుగా ఆయన సినిమాలు ఆకట్టుకునే విధంగా ఉంటాయి అనేది టాక్. అలాంటి దర్శకుడిని మావీరన్ లో నటింపజేయడం వల్ల ఖచ్చితంగా సినిమా పై భారీ గా అంచనాలు పెరిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ సినిమా కు మడోన్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. సినిమాలో శివ కార్తికేయన్ పాత్ర చాలా విభిన్నంగా ఉండటంతో పాటు గతంలో ఎప్పుడు చూడని విధంగా హీరోను ఆయన చూపించబోతున్నట్లుగా తమిళ్ ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. తెలుగు లో శివ కార్తికేయన్ ఒక సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. జాతిరత్నాలు చిత్ర దర్శకుడు అనుదీప్ దర్శకత్వంలో ప్రిన్స్ అనే సినిమా లో ఈయన నటిస్తున్నాడు. ఇప్పటికే సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ వచ్చి అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ ఏడాది చివరి వరకు లేదా వచ్చే ఏడాది ఆరంభం కు ప్రిన్స్ గా తెలుగు మరియు తమిళ ప్రేక్షకుల ముందుకు ఒకే సారి శివ కార్తికేయన్ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## "రామారావు ఆన్ డ్యూటీ" కి భారీ నష్టాలు తప్పవా?




మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన రామారావు ఆన్ డ్యూటీ చిత్రం ఈ శుక్రవారం థియేటర్ల లో గ్రాండ్ గా రిలీజ్ అయ్యింది. విడుదల కి ముందు ప్రచార చిత్రాలతో, ట్రైలర్ తో సినిమా పై మంచి బజ్ ను సొంతం చేసుకుంది. కానీ పాపం, సినిమా చాలా నిరాశాజనకంగా ప్రారంభమైంది. తాజా అప్డేట్ ప్రకారం, ఈ చిత్రం చాలా తక్కువ ఆక్యుపెన్సీని చూసింది. మరియు రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక థియేటర్ల నుండి కూడా తీసివేయబడింది. కలెక్షన్లు అధ్వాన్నంగా ఉన్నాయి. మేకర్స్ తప్పనిసరిగా భారీ నష్టాలను చవి చూసే అవకాశం ఉంది. శరత్ మండవ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి సామ్ సిఎస్ సంగీతం అందించారు.

## సెన్సార్ పూర్తి చేసుకున్న సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ "స్పార్క్ 1.



ప్రీతి సుందర్, భవ్యశ్రీ, హితేంద్ర, రాము ప్రధాన పాత్రల్లో అరుణోదయ ఫిల్మ్ వర్క్స్ పతాకంపై యంగ్ అండ్ టాలెంటెడ్ సురేష్ మాపుర్ డైరెక్షన్ లో ఆద్యంతం ఉత్కంఠ రేకెత్తించేలా తెరకెక్కిన సూపర్ సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ స్పార్క్ 1.%. హితేంద్ర నటించి, నిర్మించిన స్పార్క్ 1.%ా% చిత్రం తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. యు/ఎ సర్టిఫికెట్ పొందిన ఈ చిత్రం ఆగస్టు ద్వితీయార్థంలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇద్దరు పవర్ఫుల్ పోలీస్ ఆఫీసర్స్ నడుమ సాగే వినూత్నమైన క్రైమ్ డ్రామాగా రూపొందిన స్పార్క్ 1 చిత్రంలో నటించడం తనకు చాలా సంతోషంగా ఉందని హీరోయిన్స్ లో ఒకరైన భవ్యశ్రీ పేర్కొన్నారు. ఈ చిత్రానికి పి.ఆర్.ఓ ధీరజ్ అప్పాజీ, వి.ఎఫ్.ఎక్స్ నవీన్, ఫైట్స్ రమణ మాస్టర్, సినిమాటోగ్రాఫర్ గోపి, ఎడిటర్ అనిల్ కుమార్, నిర్మాత వి.హితేంద్ర, దర్శకత్వం సురేష్ మాపుర్ లుగా వ్యవహరిస్తున్నారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com